بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ   نَحْمَدُهٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ   وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

సంపుటి: 9

సంచిక : 15-16

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

11-18 ఏప్రిల్ 2024 క్రీ, శ.  11-18 షహాదత్ 1403 హి, శ.

01-08 షవ్వాల్ 1445 హి,ఖ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اسْتَجِيْبُوْا لِلّٰهِ وَلِلرَّسُوْلِ اِذَا دَعَاكُمْ لِمَا يُحْيِيْكُمْ (سورة الانفال:25)

అనువాదం: ఓ విశ్వాసులారా! అల్లాహ్ ప్రవక్త మిమ్ములను బ్రతికించుటకు పిలిచినప్పుడు ఉపస్థితులగుడు.

( అల్అన్ఫాల్: 25)

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

**తన విజ్ఞత, వివేకాలు లేదా తన సిరి సంపదలపై గర్వించువాడు మూర్ఖుడు. ఎందుకనగా ఇవన్నియు అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహాలే. మానవుడు ఎక్కడి నుండి తెచ్చాడు?.**

## సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలు.

నిజమైన విషయమేమనగా **ఖులిఖల్ ఇన్సాను జయీఫా** (నిసా:29) మానవుడు బలహీన ప్రాణుడు. అల్లాహ్ తాలా దయానుగ్రహాలు లేనిచో మానవుని ఉనికియే లేదు. అతని ఉనికి, అతని పెంపకం, అతని జీవన సామాగ్రి అన్నియు అల్లాహ్ తాలా అనుగ్రహంపైనే ఆధారపడి యున్నవి. తన విజ్ఞత, వివేకాలు లేదా తన సిరి సంపదలపై గర్వించువాడు మూర్ఖుడు. ఎందుకనగా ఇవన్నియు అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహాలే. మానవుడు ఎక్కడి నుండి తెచ్చాడు?. మానవుడు తన బలహీనతలను, శక్తిహీనతలను పూర్తిగా గుర్తుంచుకోవడం, జ్ఞప్తికి తెచ్చుకోవడం దుఆల కోసం చాలా అవసరం. అతడు నెమ్మది నెమ్మదిగా తన బలహీనతలపై దృష్టి సారించినా కొద్ది అదే స్థాయిలో అతడు దేవుని సహాయ సహకారాలకు అర్హుడవుతూ ఉంటాడు. ఆ కారణంచేతనే అతనిలో దుఆ చేయాలనే ఒక బలమైన ఉత్సాహం పొంగిపొర్లుతూ ఉంటుంది. ఏ విధముగానైతే మానవుడు ఏదేని ఒక సమస్యలో చిక్కుకున్నచో లేదా ఏదైన బాధకు, కష్టానికి గురైనచో గట్టి గట్టిగా అరుస్తుంటాడు, పిలుస్తుంటాడు. మరియు ఇతరుల నుండి సహాయంను ఆర్జించుతుంటాడో అదే విధముగా అతడు తన బలహీనతలు, పొరపాట్లపై దృష్టిని కేంద్రీకరించినచో తనకు తానుగా ఎల్లప్పుడు దైవసహాయంను ఆర్జించువాడిగా గుర్తించబడుతాడు. ఫలితముగా అతని ఆత్మ పూర్తి ఉత్సాహంతో, బాధతో, తల్లడిల్లుచూ దేవుని ఆస్థానంలో మోకరిల్లుతుంది. ఏడుస్తుంది. ఆపై ఓనా సంరక్షకుడా! ఓనా సంరక్షకుడా! అని పిలుస్తుంటుంది. శ్రద్ధతో ఖుర్ఆన్ కరీంను చూసినచో తెలియునదేమనగా మొదటి అధ్యాయంలోనే అల్లాహ్ తాలా ఈ దుఆను నేర్పించాడు. అనగా **ఇహ్దినా స్సిరాతల్ ముస్తఖీమ సిరాతల్లజీన అన్అంత అలైహిం ఘైరుల్ మఘ్జూబి అలైహిం వలా జ్జాల్లీన్.** (ఫాతిహా: 6,7)

అన్ని లాభాలను, ప్రయోజనాలను తనలో కల్గియున్నప్పుడు మరియు అన్ని రకాల చెడులను, నష్టాలనుండి రక్షించబడినప్పుడే దుఆ సంపూర్ణ మవుతుంది. కావున ప్రయోజనాలన్నింటిలో శ్రేష్టమైన ప్రయోజనాలన్నియు ఈ దుఆలో ఉన్నాయి. యాచించబడదగినవన్నియు ఈ దుఆలో గలవు. అతిపెద్ద నష్టాల నుండి, మానవున్ని వినాశనం చేయునట్టి వాటినన్నింటినుండి కాపాడు మార్గం కూడ ఈ దుఆలో గలదు.

నేను పదే పదే తెల్పుచువస్తున్న విషయమేమనగా, అనుగ్రహించబడిన వారు 4 వర్గాలుగా విభజించబడ్డారు. ఒకరు ప్రవక్తలు. రెండవవారు సత్యవంతులు. మూడవవారు అమరులు. నాలుగవవారు సత్పుర్షులు. ఒక విధముగా చూసినచో ఈ దుఆలో ఆయా నాలుగు వర్గాల వారి విశిష్టతలను యాచించమని కూడ గలదు. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 371, ప్రచురణ 2018 ఖాదియాన్)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

హజ్రత్ అనస్ రజి యల్లాహ్ అన్హు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఆధారం చేసుకొని ఇలా తెలిపారు: హుజూర్ (స) ఇలా దుఆ చేశారు. ఓ అల్లాహ్ ! నీవు మక్కా అనుగ్రహించిన విధముగా మదీనాలో కూడ రెట్టింపు శుభములను అనుగ్రహించుము.

హజ్రత్ అనస్ రజి ఇలా తెలిపారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏదేని ప్రయాణం నుండి తిరిగి వస్తున్న క్రమంలో మదీనా గోడలు కనిపించగానే మదీనాపై గల ప్రేమవలన తమ ఒంటెను వేగంగా నడిపించేవారు, లేదా మరేదైన జంతువుపై స్వారి చేయుచున్నచో దానిని కూడ పరుగెత్తించెదరు.

హజ్రత్ అనస్ రజి ఇలా తెలిపారు: బనూ సల్మా వారు తమ ప్రాంతాన్ని వీడి మదీనాకు సమీపంలో జీవించాలని సంకల్పించుకోగా మదీనాకు ఒకవైపు ఖాళిగా ఉండ డాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అయిష్ట పడ్డారు. ఆపై ఇలా అన్నారు. ఓ బనూ సల్మా! మీరు మీ అడుగులకు పుణ్యాన్ని కోరుకోవడం లేదా అని అడిగారు. ఫలితముగా వారు అక్కడే నివాస మున్నారు.

**భూమండలంపై ఉన్నటువంటి అట్టి విభేదాలను ఖుర్ఆన్ బోధనలు గాకుండా మరే బోధనలు దూరం చేయగలవు?.**
**ఈ గ్రంథము దైవం నుండి అవతరించబడిందని ప్రపంచ ప్రజలకు తెలిసినప్పుడే వారు తమ అభిప్రా యాలను మార్చుకుంటారు.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు అన్నహల్ ఆధ్యాయపు 65వ సూక్తి **వమా అన్జల్నా అలైకల్ కితాబ ఇల్లా లితుబయ్యిన లహుముల్లజిఖ్తలఫూ ఫీహి వహుదన్ వ్వ రహమతన్ ల్లి ఖౌమిన్ య్యుమినూన్**ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు:

పవిత్ర ఖుర్ఆన్ అవతరణ యొక్క మరొక ఆవశ్యకత ఏమిటనగా, భూమండలంపై నివసిస్తున్న ప్రజలలో సద్గుణాలు మరియు ధార్మికపరమైన అంశాలలో తీవ్రమైన విభేదాలు ఉంటాయి. ఇలాంటి పరిస్థితిలో దేవుని నుండి ఒక నమ్మశక్యమైన బోధనలు అవతరించనంత వరకు ఈ విధేదాలు ఏ విధముగాను దూరం కాలేవు. కావున అలాంటి బోధనలను బోధించడానికే ఈ గ్రంథము అవతరించి నది. భూమండలంపై ఉన్నటువంటి అట్టి విభేదాలను ఖుర్ఆన్ బోధనలు గాకుండా మరే బోధనలు దూరం చేయగలవు?. ఈ గ్రంథము దైవం నుండి అవతరించబడిందని ప్రపంచ ప్రజలకు తెలిసినప్పుడే వారు తమ అభిప్రాయాలను మార్చుకుంటారు. అలా కానిచో వారు తమ అభిప్రాయాలను ఏలా మార్చుకోగలరు?. ఎందుకనగా స్వాభావిక పరంగా చూసినచో ప్రతి వ్యక్తి తమ అభిప్రాయాలను ఇతరుల అభిప్రాయాలపై ప్రాధాన్యత నిచ్చుటకు ప్రయత్నించును.

పూర్వపు ప్రవక్తల తరువాత వచ్చిన ఇతర ప్రవక్తల విషయంలో కూడ మీకు అభ్యంతరాలున్నాయి. నిజానికి మీ అపసవ్య వ్యవహారాల వలనే ఇతర ప్రవక్తలు అవతరించారు. మీరు సత్యాన్ని వీడి ఎందుకు విభేదించసాగారు?. మీరు విభేదించనిచో నిస్సందేహముగా ప్రవక్తల అవసరమే ఉండేదికాదు. కాని మీరే స్వయముగా విభేదించుజబ్బును సృష్టించు కున్నారు. ఆపై విభేదాలను దూరం చేయడానికి దైవుని వైపు నుండి ఒకరు రావలసిన అవసరం ఏమున్నదని నేడు వాధిస్తున్నారు? అనే ఆంశం వైపు కూడ ఈ సూక్తిలో సూచిక గలదు.

పైన పేర్కొనబడిన ఆంశం దృష్ట్యా హజ్రత్ మూసా అలైహిస్సలాంపై అవతరించిన ధర్మశాస్త్రాన్ని ఒకవేళ ప్రజలు అనుసరిస్తూ, ఏ విధముగాను విభేదించకుండ ఉన్నచో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా అవతరించ వలసిన సంపూర్ణ ధర్మశాస్త్రము అవతరించకుండ ఉండేదా? అనే ప్రశ్న ఇక్కడ తలెత్తుతుంది.

అందుకు సమాధానమేమనగా, ఇది కేవలం ఇదొక అపోహ మాత్రవే. వాస్తవాన్ని చూసినచో ప్రజలు విభేదించకుండా ఉండేవారు కాదు. పైగా ఆ బోధనలు అవతరించకుండా అడ్డుకునేవారు కాదు. ఒకవేళ అలాంటి ఏదైన పరిస్థితి ఏర్పడినా కూడ అందుకు అల్లాహ్ తాలా ఈ విధముగా సమాధానమును ఇచ్చాడు. అనగా లౌ కాన ఫిల్ అర్జి మలాఇకతున్ య్యమ్షూన ముత్మిన్నీన ల నజ్జల్నా అలైహిం మ్మినస్సమాఇ మలకన్ రసూల (బనీ ఇస్రాయీల్) ఒకవేళ ప్రపంచంలో అందరు దేవదూతలే ఉన్నచో అనగా అందరికి అందరు పుణ్యాత్ములుగా ఉన్నచో మేము వారిలోని ప్రతి ఒక్కరిపై మా వాఖ్యములను అవతరింపజేసేవారు. అనగా ఆ స్థితిలో ఆయా జాతుల వైపు ఒక ప్రవక్తను అవతరింపజేయకుండా అందరికి ప్రవక్తుత్వ స్థాయిని కల్పించేవారు. ఫలితముగా తిరస్కరణ, అవిశ్వాసము వంటి చర్యలే ఉండేవికావు. కాని వాస్తవానికి చూసినచో ప్రపంచంలో అందరు పుణ్యాత్ములు కాలేదు. అదే విధముగా అల్లాహ్ తాలా కూడ ప్రవక్తల పరంపరను ముగించలేదు.


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఇటీవలి జుమా ప్రసంగాలలో, ఉహద్ యుద్ధానికి సంబంధించిన వివరాలను నేను ప్రస్తావిస్తున్నాను. సాధారణంగా యుద్ధంలో ముస్లింలు అవిశ్వాసులకు గొప్ప నష్టాన్ని కలిగించారు ఫలితముగా వారు వెనక్కి వెళ్ళవలసి వచ్చింది. అయితే, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, పర్వత మార్గాన్ని రక్షించడానికి నియమించబడిన వారిలో ఎక్కువ మంది వాటిని పట్టించుకోకుండా వదిలివేయడంతో, శత్రువులు ఆ వైపు నుండి దాడి చేసి ముస్లింలకు తీవ్ర నష్టాన్ని కలిగించారు.

వారికి యుద్ధ సంపద కోసం ఆత్రుత పడ్డారని సహచరుల గురించి ఇలా చెప్పడం లేదా ఆలోచించడం కూడా వారి గౌరవాన్ని అవమానించడమే అవుతుంది. ఈ ప్రజలు అప్పటికే తమ ప్రియమైన దేవుడు మరియు అతని ప్రవక్త (స) కోసం వారి స్వంత జీవితాలను మరియు వారి భార్యలు మరియు పిల్లల జీవితాలను త్యాగం చేసారు. దీనికి ముందు వారు తమ సంపదను మరియు జీవనోపాధిని ఇట్టి మార్గం కోసమే త్యాగం చేశారు.

ఉహుద్ యుద్ధంలో, హంజా బిన్ అబ్దుల్ ముత్తలిబ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు రెండు ఖడ్గాలతో పోరాడుతున్నారు. ఆ సమయంలో వారు "నేను అల్లా సింహాన్ని!" ఇలా చెబుతూ, ఒక్కోసారి ముందు వెళ్ళేవారు, ఒక్కోసారి వెనక్కి వెళ్లేవారు. అలా పోరాడుతున్న సమయంలోనే వారు జారిపోయారు. వారిని ఇథ్రోజాతికి చెందిన అస్వద్ అతనిని చూశాడు. అబూ ఉసామా ఇలా పేర్కొన్నాడు. అతను లక్ష్యం తీసుకుని తన బల్లెము విసిరి వారి రజిను హతమార్చినారు.

పాలస్తీనా ప్రజల కోసం ప్రార్థనలు కొనసాగించాలని నేను సభ్యులకు గుర్తు చేస్తున్నాను. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దౌర్జన్యంకు వ్యతిరేకముగా న్యాయబద్ధముగా వ్యవహరించు భాగ్యాన్ని ప్రపంచానికి కల్పించుగాకా!. సర్వశక్తిమంతుడైన అల్లా ముస్లిం ప్రపంచానికి తన స్వరాన్ని బలోపేతం చేయడానికి వీలు కల్పించుగాకా!. తద్వారా వారు తమ గొంతులను పెంచి ఈ అన్యాయాలను అంతం చేయుదురు గాకా!.

జుమా నమాజ్ తరువాత నేను రెండు పరోక్ష అంత్యక్రియల ప్రార్థనలను నిర్వహిస్తాను. మొదటి అంత్యక్రియ ప్రార్థన గాజాకు చెందిన గౌరవనీయమైన షేక్ అహ్మద్ హుస్సేన్ అబూ సర్దానా సాహిబ్ గారిది. ముహమ్మద్ షరీఫ్ ఒదేహ్ సాహిబ్ గారు వారిని గూర్చి ఇలా వ్రాసారు. కొన్ని రోజుల క్రితం గాజాలో జరిగిన బాంబుల దాడి లో మన ఈ అహ్మది మహోన్నతులు షేక్ అహ్మద్ హుస్సేన్ అబు సర్దానా గారు అమరవీరుడయ్యారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. ప్రస్తుతం గాజాలో జరుగుతున్న యుద్ధంలో వీరమరణం పొందిన మొదటి అహ్మదీ యులు వీరు. షేక్ అహ్మద్ అబూ సర్దానా సాహిబ్ వయస్సు సుమారు 94 సంవత్సరాలు.

రెండవ అంత్యక్రియల ప్రార్థన కెన్యాకు చెందిన ఉత్మాన్ అహ్మద్ గకోరియా సాహిబ్ గారిది. వారు కూడా ఇటీవల మరణించారు.ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్.

**"సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 22 డిసంబర్ 2023 ( 22 ఫతహ్ 1402) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ టెలిపోర్డ్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం" ను (అల్ ఫజల్ ఇంటర్నేషనల్ లండన్ పత్రిక సౌజన్యంతో బదర్ పత్రిక ప్రచురిస్తుంది.)**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఇటీవలి జుమా ప్రసంగాలలో, ఉహద్ యుద్ధానికి సంబంధించిన వివరాలను నేను ప్రస్తావిస్తున్నాను. సాధారణంగా యుద్ధంలో ముస్లింలు అవిశ్వాసులకు గొప్ప నష్టాన్ని కలిగించారు ఫలితముగా వారు వెనక్కి వెళ్ళవలసి వచ్చింది. అయితే, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, పర్వత మార్గాన్ని రక్షించడానికి నియమించబడిన వారిలో ఎక్కువ మంది వాటిని పట్టించుకోకుండా వదిలివేయడంతో, శత్రువులు ఆ వైపు నుండి దాడి చేసి ముస్లింలకు తీవ్ర నష్టాన్ని కలిగించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..... విగ్రహారాధకుల పతాకధారులు ఒకరి తర్వాత ఒకరు చంపబడగా, ఎవరూ దానిని ఎత్తడానికి లేదా దాని దగ్గరకు రావడానికి సాహసించకపోగా, విగ్రహారాధకులు ఒక్కసారిగా దూరంగా పారిపోయి వెనుదిరిగారు. అదే విధముగా క్షణాల క్రితం వరకు శ్రావ్యంగా, ఉద్వేగభరితంగా డోలు కొట్టి పాడుతూ ఉన్న వారి స్త్రీలు కూడా తమ డప్పులను విసిరివేసి పర్వతం వైపు పారిపోయారు. శత్రువులు వెనక్కి తగ్గడం చూసిన ముస్లింలు వారి వెంట పరుగెత్తారు మరియు వారి ఆయుధాలను మరియు యుద్ధంలో కొల్లగొట్టిన వస్తువులను సేకరించడం ప్రారంభించారు. ఆ క్షణంలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పర్వతంపై నియమించిన మరియు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ ప్రాంతాన్ని వీడకూడదని ఆదేశించిన ముస్లిం విల్లువీరులు యుద్ధ సంపదను సమకూర్చడం కోసం పరుగులు తీస్తు వచ్చారు. ఈ సైన్యానికి నాయకుడు హజ్రత్ అబ్దుల్లా బిన్ జుబైర్ రజి కాగా, ఎట్టి పరిస్థితుల్లోనూ తమ స్థావరాన్ని వదలకూడదని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కఠినముగా ఆదేశించారని వారు రజి వారిని అడ్డుకున్నారు. అయినప్పటికీ, వారు అతని మాట వినలేదు. పైగా "విగ్రహారాధకులు ఓడిపోయారు. ఇక్కడ నిలబడి మనం ఏం చేద్దాం?" అని చెప్పి, వారు పర్వతం నుండి దిగి, యుద్ధ సంపదవస్తువులను సేకరించడం ప్రారంభించారు. వారిలో చాలామంది తమ స్థానాలను విడిచిపెట్టినప్పటికీ, వారి నాయకుడు హజ్రత్ అబ్దుల్లా బిన్ జుబైర్ రజి మరియు మరికొందరు సహచరులు తమ స్థానాల్లో స్థిరంగా ఉన్నారు. వారి సంఖ్య 10 కంటే తక్కువ. వారి నాయకుడు పర్వత మార్గం నుండి దిగుతున్న వారితో, "నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచనలను ఖచ్చితంగా ఉల్లంఘించను" అని చెప్పాడు.

వారి నాయకుడు వారితో అలా అన్నాడు. పర్వత మార్గాన్ని విడిచిపెట్టిన సహచరుల గురించి చర్చిస్తున్నప్పుడు, చాలా మంది చరిత్రకారులు మరియు జీవిత చరిత్రకారులు వారు యుద్ధ సంపదను సేకరించడానికి ఆతురుతలో ఉన్నారని పేర్కొన్నారు. అందరూ యుద్ధసొత్తును సేకరిస్తే, తమను ఎందుకుఅడ్డుకుంటున్నారని వారు పట్టుబట్టారు. వారి నాయకుడు హజ్రత్ అబ్దుల్లా బిన్ జుబైర్ రజి అందుకు వ్యతిరేకంగా వారిని హెచ్చరించినప్పటికీ, ఏమైనా కూడ మీరు ఈ స్థావరాన్ని వదిలి పెట్టకూడదని దైవ ప్రవక్త ఆదేశించారని తెల్పినారు కావున మనం ఇక్కడే ఉండాలి అని అన్నారు. కాని వారిలో చాలా మంది తమ నాయకుడితో ఏకీభవించలేదు మరియు యుద్ధ సంపదను సేకరించడానికి పర్వత మార్గం నుండి దిగివచ్చారు. చాలా మంది చరిత్రకారులు ఈ విధముగానే వ్రాసారు. ఈ సహచరులు యుద్ధ సంపదను సేకరించడానికి ఆతురుతలో పర్వత కనుమను విడిచిపెట్టినట్లు హదీస్ మరియు వ్యాఖ్యానాల పుస్తకాలలో సాధారణంగా ప్రస్తావించబడింది. అదే విధముగా సూరహ్ ఆల్-ఎ-ఇమ్రాన్ యొక్క 153వ పద్యం యొక్క సూక్తిలో మిన్కుం మ్మన్ య్యురీదు ద్దునియా వ మిన్కుం మ్మన్ య్యురీదుల్ ఆఖిరత "మీలో ఈ ప్రపంచాన్ని కోరుకునే వారు ఉన్నారు, మరియు మీలో పరలోక ప్రపంచాన్ని కోరుకునే వారు ఉన్నారు" అని చాలా మంది వ్యాఖ్యాతలు ఈ సూక్తి విశ్లేషణలో వ్రాసారు. యుద్ధ సంపదను సేకరించడానికి సహచరులు త్వరగా బయలుదేరాలని కోరుకుంటున్నారు. అయితే, ఈ ప్రాపంచిక కోరిక కోసం పర్వత మార్గాన్ని విడిచిపెట్టడం సహచరుల స్థాయికి తగినదిగా అనిపించదు.

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి దీనికి సంబంధించి ఒక వివరణాత్మక నోట్ కూడా రాశారు, అది ప్రచురించబడలేదు. ఈ సూక్తి యొక్క వ్యాఖ్యానంలో నేను తరువాత ప్రస్తావిస్తాను. అయితే దీనికి ముందు నేను మొత్తం సూక్తిని పఠిస్తాను.

وَلَقَدْ صَدَقَكُمُ اللّٰهُ وَعْدَهٗٓ اِذْ تَحُسُّوْنَهُمْ بِاِذْنِهٖ ۚ حَتّٰٓى اِذَا فَشِلْتُمْ وَتَنَازَعْتُمْ فِي الْاَمْرِ وَعَصَيْتُمْ مِّنْۢ بَعْدِ مَآ اَرٰىكُمْ مَّا تُحِبُّوْنَ ۭ مِنْكُمْ مَّنْ يُّرِيْدُ الدُّنْيَا وَمِنْكُمْ مَّنْ يُّرِيْدُ الْاٰخِرَةَ ۚ ثُمَّ صَرَفَكُمْ عَنْهُمْ لِيَبْتَلِيَكُمْ ۚ وَلَقَدْ عَفَا عَنْكُمْ ۭ وَاللّٰهُ ذُوْ فَضْلٍ عَلَى الْمُؤْمِنِيْنَ (آل عمران:153)

" అల్లాహ్ ఆదేశంతో మీరు వారిని హతమార్చుచు నాశనం చేయుచున్నప్పుడు అతడు మీతో చేసిన వాగ్దానమును నిర్వర్తించెను. అప్పుడు మీరు బలహీనతను చూపుతూ మీలో మీరు అభిప్రాయ భేదములతో అతని ఆజ్ఞను కాదన్నప్పుడు మీరు ప్రేమించు దానినే అతడు మీకు చూపెను. మీలో ఇహలోక ప్రపంచాన్ని కోరుకునే వారు ఉన్నారు మరియు మీలో పరలోక ప్రపంచాన్ని కోరుకునే వారు ఉన్నారు. మిమ్ములను పరీక్షించుటకు అతడు మిమ్ములను వారి నుండి రక్షించెను. నిశ్చయముగా అతడు మిమ్ములను క్షమించెను. అల్లాహ్ విశ్వాసుల పట్ల దయగలవాడు."(ఆలే ఇమ్రాన్:153)

ఈ సూక్తి యొక్క వ్యాఖ్యానం నుండి మనం యుద్ధసంపద కోసం యుద్ధం జరిగింది అని అర్థం చేసుకోవడానికి దారితీసింది.

వారికి యుద్ధ సంపద కోసం ఆత్రుత పడ్డారని సహచరుల గురించి ఇలా చెప్పడం లేదా ఆలోచించడం కూడా వారి గౌరవాన్ని అవమానించడమే అవుతుంది. ఈ ప్రజలు అప్పటికే తమ ప్రియమైన దేవుడు మరియు అతని ప్రవక్త (స) కోసం వారి స్వంత జీవితాలను మరియు వారి భార్యలు మరియు పిల్లల జీవితాలను త్యాగం చేసారు. దీనికి ముందు వారు తమ సంపదను మరియు జీవనోపాధిని ఇట్టి మార్గం కోసమే త్యాగం చేశారు. సంఘటనల వివరాల ప్రకారం, వీరమరణం పొందాలనే ఆత్రుతతో, ఈ ప్రజలు నగరం నుండి బయటికి వచ్చి పోరాడటానికి ప్రాధాన్యతనిచ్చారు. పైగా ఈ యుద్ధాలు ఏదైనా సంపదను సాధించడానికి చేసినవి కావు. నిజానికి ఇది ముస్లింలపై వచ్చిన ఆరోపణ. అవును, విజయం విషయానికొస్తే, యుద్ధ సంపద లభించడం ఒక సాధారణ విషయం. అంతేగాని సహచరుల ఉద్దేశ్యం మరియు లక్ష్యం మాత్రం యుద్ధ సంపదను సేకరించడం అస్సలు కాదు.

ఏది ఏమైనప్పటికీ, ఇస్లాం చరిత్ర మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రను రచించు చరిత్రకారులు మరియు జీవిత చరిత్రకారులు, హదీసు పండితులు లేదా ఖురాన్ వ్యాఖ్యాతలు కావచ్చు, ఈ గౌరవనీయులైన పండితులు ఈ అంశాన్ని అర్థం చేసుకోవడంలో పొరపడినట్లు అనిపిస్తుంది. కేవలం ఒక కథనంను లేదా పరంపరను విశ్వసించి వారు తమ సహజత్వం వలన లేదా ఆ కథనం నిజమని నమ్మి, సహచరులు తమ స్థావరాన్ని వీడి యుద్ధ సంపదను సేకరించడానికి దిగివచ్చారని పొందుపరిచారు. ఈ మాటలు వాటి పర్యవసానాలు మరియు ప్రభావం పరంగా ఎంత హానికరంగా ఉంటాయో అనే భావనలే వారికి తట్టలేదు. ఆ విషయం రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రదమైన ఉనికి చెందినదైనను లేదా హుజూర్ (స) ఆధ్యాత్మిక శక్తి నుండి ప్రయోజనం పొందిన సహచరులకు చెందినదైనను అవి వారి వైభవానికి ఎంత విరుద్ధంగా ఉన్నాయో వారు గ్రహించలేదు. ఏది ఏమైనప్పటికీ, సహచరుల త్యాగాలను మరియు వారి అమరవీరుల ఆత్రుతను చూస్తుంటే, సహచరులు యుద్ధ సంపద కోసం ఆ పర్వత కనుమను విడిచిపెట్టారని నమ్మడం చాలా కష్టంగా ఉన్నది. ముస్లింలు విజయం సాధించారని, శత్రువులు పారిపోయేలా చేసి వారిని వెంబడిస్తున్నారని ఈ సహచరులు చూసినప్పుడు, ఈ స్పష్టమైన విజయాన్ని చూసిన తర్వాత, పర్వత కనుమపై ఉన్న సహచరులు విజయోత్సవ వేడుకలో పాల్గొనడానికి ఆత్రుతగా ఉన్నారని తెలుస్తోంది. విజయం లభించింది, కావున వారు యుద్ధం యొక్క చివరి క్షణాలలోనైన యుద్ధంలో పాల్గొనాలనే ఆత్రుత చెందారు. "మా సోదరులు నేరుగా జిహాద్‌లో పాల్గొంటున్నారు మరియు మేము ఇక్కడ పర్వత మార్గంలో నిలబడి ఉన్నాము'' అని వారు భావించి ఉండవచ్చు. కాబట్టి జిహాద్‌లో పాల్గొనాలనే వారి కోరిక వారిలో ఉత్సాహంను నింపింది. "ఇప్పుడు విజయం లభించింది, మరోవైపు రోజు ముగుస్తుంది కాబట్టి ఇప్పుడైన మేము జిహాద్‌లో పాల్గొంటాము. కనీసం ఈ విజయోత్సవంలోనైనా మనం పాల్గొందాం అని అనుకున్నారు. కానీ వారి నాయకుడు, హజ్రత్ అబ్దుల్లా బిన్ జుబైర్ రజి తెలివైనవాడని నిరూపించబడింది. అతని దృష్టి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఆజ్ఞపై ఉంది, ఏది జరిగినా, ఈ స్థానం నుండి కదలవద్దు. ఇది వారి నిర్ణయం, ఏది జరిగినా అక్కడి నుంచి కదలకూడదనేది సరైన నిర్ణయం.

నేను చెప్పినట్లుగా, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ యొక్క ప్రచురించని నోట్స్‌లలో ఈ సూక్తి యొక్క కొంత వ్యాఖ్యానము లభించింది. దీనికి సంబంధించి వారు రజి ఇలా పేర్కొన్నారు. మిన్‌కుం మన్ య్యురీదు ద్దునియా ఇక్కడ ప్రపంచం అనగా యుద్ధ సంపద కాదు. కేవలం ప్రాపంచికమైన సామాగ్రియే అని అర్థం. మరియు పరలోకం అనగా చివరి గమ్యం మరియు దేవుని నిర్ణయాన్ని సూచిస్తుంది. మనకు యుద్ధ సంపద లభించదు అని వారు ఆలోచించినట్లుగా మనం భావించడం వాస్తవ ఘటనకు వ్యతిరేకం. ఎందుకంటే బదర్ యుద్ధంలో వారికి కూడ యుద్ధ సంపద నుండి భాగం లభించింది. కొందరు తప్పని పరిస్థితుల వలన యుద్ధంలో పాల్గొనలేక పోయారు. అంత మాత్రమున ఇలా ఆలోచించడం సరికాదు. అనుచరుల విషయంలో ప్రాపంచికను ఆలోచించడం సరికాదు.

ఈ విషయాన్ని హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా చెప్పారు.వాస్తవం ఏమిటంటే, తాము కూడ ఉహద్ యుద్ధంలో పాల్గొనాలనే ఉత్సాహం వారిలో ఉన్నది. మనం ఈ యుద్ధంలో పాల్గొని అవిశ్వాసులను హతమార్చవలెను అనునది కూడ ప్రాపంచిక ఆలోచనయే. అంత మాత్రమున యుద్ధ సంపదను పొందడమని ఇక్కడ ఏ మాత్రం అర్థం కాదు. మరల ఇలా తెలిపారు. వారికి ఉన్న ఆలోచన ఏమిటనగా మనం యుద్ధంలో పాల్గొన్న వారికంటే వెనుక ఉండకూడదు. ఇది కూడ ప్రాపంచిక ఆలోచనయే. ప్రాపంచిక ఆలోచన ఎందుకనగా కేవలం పోరాడడంలో ఎలాంటి అభ్యంతరం లేదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలను పాటించకపోవడం ప్రాపంచిక ఆలోచన అనబడుతుంది. మీరు కేవలం ఆదేశాలను పాటించవలసి యుండెను. అంతే. ఎందుకనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలను పాటించకుండా ఉండకూడదు. ధర్మము కొరకు యుద్ధం జరుగుతున్నది. హుజూర్ (స) వారిని అక్కడి నుండి కదలకూడదని వారించడం మరియు వారిని మరొక చోట నియమించడం జరిగినచో అందుకు అనుగుణముగా నడుచుకోవడమే నిజమైన ధార్మికత అనబడుతుంది. అంతేగాని యుద్ధం అనబడదు. మరల వారు రజి ఇలా తెలిపారు. వ మిన్‌కుం మన్ య్యుజీదుల్ ఆఖిరతు సర్వశక్తిమంతుడైన దేవుడు వారి నాయకుడు మరియు అతనితో ఉన్న సహచరులు పరలోకాన్ని కోరుకుంటున్నారని పేర్కొన్నాడు. వారి దృష్టి చివరి గమ్యం మరియు దేవుని నిర్ణయంపై ఉన్నది. (ఇలా వదిలి వేయడం) దీని ముగింపు మంచిది కాదని వారు భావించారు. అతను అవిధేయత యొక్క పరిణామాలను చూస్తున్నాడు. అదేవిధంగా, అతని సహచరులు కూడా అతన్ని సరైన వ్యక్తిగా భావించారు. ఈ దళం యొక్కనాయకుడు మరియు అతనితో ఏకీభవించిన వారు అంతిమ లక్ష్యం గురించి ఆలోచించారు మరియు వారు యుద్ధంలో పాల్గొనడం కంటే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఆజ్ఞను చాలా ముఖ్యమైనదిగా భావించారు. అనే విషయం ఇప్పుడు తేలిపోయింది. "కానీ దీనికి విరుద్ధంగా, వారి దృష్టి పరిమితం చేయబడింది." హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా పేర్కొన్నారు, "ఈ వివరణ సహచరుల గొప్ప స్థాయికి సరిపోతుంది, ఇది వారి చర్యలు మరియు త్యాగం ద్వారా స్పష్టంగా కనిపిస్తుంది." (హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి యొక్క ప్రచురించని గమనికలు, సూరా ఆల్-ఎ-ఇమ్రాన్ యొక్క 153వ సూక్తి)

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి యొక్క ఈ గమనికను ప్రస్తావిస్తూ, హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబేహ్ రహ్మ దీని గురించి ఇలా వివరించారు, "వారు – అంటే, వివాదాస్పదంగా ఉన్నవారు – ప్రపంచాన్ని కోరుకున్నారు, అయితే వారి దళనాయకుడు హజ్రత్ అబ్దుల్లా బిన్ జుబైర్ రజి ఇహలోకాన్ని కోరుకున్నారు. . హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబేహ్ రహ్మ ప్రకారం, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి తన నోట్స్‌లో చాలా మంచి అంశాన్ని ప్రస్తావించారు, ప్రజలు ఇక్కడ 'ప్రపంచాన్ని' అంటే దోచుకోవడం మరియు యుద్ధ సంపదను సాధించడం అని అర్థం చేసుకుంటారు, అయితే, ఇది తప్పు. తాత్కాలిక విజయంపైనే వారు దృష్టి సారించారు. ఇక్కడ 'ప్రపంచం' యొక్క అర్థం ఏమిటంటే, గతంలో ఏమి జరిగిందో వారి కళ్ళు వాటిపై ఉన్నాయి (అంటే, బదర్ యుద్ధం గెలవడం). అయినప్పటికీ, అబ్దుల్లా బిన్ జుబైర్ యొక్క కళ్ళు పరలోకం వైపు చూడసాగాయి. కావున హజ్రత్ రసూలే అక్రం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రీతిలోనే నిజమైన విజయాన్ని వారు చూడసాగారు. కావున చివరికి వారు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సంతోషించాలని కోరుకున్నారు . ఈ తాత్కాలికంగా కనిపించే వస్తువులకు ఎటువంటి ప్రాముఖ్యత లేదా ప్రాధాన్యత లేదని అర్థం చేసుకున్నారు. వారి సంతోషాన్ని పొందడమే నిజమైన పుణ్యం.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబేహ్ రహ్మ మరల ఇలా తెలిపారు. "హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇంకా మాట్లాడుతూ, కొందరు ప్రపంచాన్ని మరియు మరికొందరు పరలోకాన్ని కోరుకున్నారనే వాదన తప్పు అని, వాస్తవానికి, వారి దృష్టిలో ప్రపంచానికి ఉన్నటు వంటి ప్రాముఖ్యత ఎంత? ఆ ఆలోచనయే చిత్ర విత్రముగా ఉంటుంది అని అన్నారు. మరల ఇలా తెలిపారు. వారు యుద్ధ సంపదను సేకరించడానికి, రక్షించడానికి నియమించబడిన పర్వత మార్గం నుండి పారిపోయి ఉంటే, ఆ సమయానికి, ప్రతిదీ ఎలాగైనా పంపిణీ చేయబడి ఉండేదే కదా! అని వివరించారు. తమ ప్రజల గురించి బాగా ఆలోచించాలని పవిత్ర ఖురాన్ పేర్కొన్నట్లు వారు ఎందుకు ఆలోచించరు?, వారు అందరూ సంతోషిస్తున్నారు మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పక్కన ఉల్లాసంగా నిలబడి, ఒకరినొకరు అభినందిస్తున్నారు కావున మనం ఎందుకు వాటికి దూరంగా ఉండాలి, మనం కూడ వారిలో పాల్గొనాలనే ఆలోచనతోనే వారు అక్కడికి వెళ్ళి ఉండవచ్చును కదా! అని వారు ఎందుకు ఆలోచించరు?. కొన్ని సమయాల్లో ఇలా జరుగుతుంది మరియు ఇది ఖచ్చితంగా మానవ స్వభావానికి అనుగుణంగా ఉంటుంది. వేడుకలు మరియు ఆనందోత్సాహాలు జరుగుతున్నప్పుడు, ప్రతి ఒక్కరూ ఆ స్థలంలో గుమిగూడడానికి పరుగులు తీస్తారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబేహ్ రహ్మ ఇలా తెలిపారు. ఇక్కడ కూడ కొన్ని సమయంలో ప్రజలకు ఏదైన శుభవార్త తెలిసినప్పుడు ప్రజలు ఆ ప్రాంతానికి చేరుకుంటారు మరియు వారి ఆనందంలో పాలు పంచుకోవడాన్ని పదే పదే చూడవచ్చును. కావున అక్కడ కూడ వారికి కూడ ఆ దృశ్యం చాలా ఆనందమయంగా కనిపించసాగింది. క్రిందికి చూసినప్పుడు లేదా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిలబడి ఉన్నచోట అందరు ఆనందంను పొందుతున్నారు. ప్రజలు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు గుమికూడి ఉన్నారు. దేవుని వాగ్దానం పూర్తిగావించబడింది. ఇక్కడ మనం ఒంటరిగా ఉండి ఏమి చేద్దాం. మనం కూడ అక్కడికి చేరుకుందాము. కాని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ రజియల్లాహు తాలా అన్‌హు గారి దృష్టి పరలోకం వైపు ఉన్నది. అనగా అట్టి సంతోషకరమైన సందర్భము కంటే ఇంకా ఆనందమయమైన విషయం ఏమిటనగా మనం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు వేరుగా ఒక చోట ఉన్నాము. మనకు ఇచ్చినటు వంటి ఆదేశాన్ని మనం పాటిస్తున్నాము. ఈ ఆనందం ఎంత గొప్పది అనగా నిజానికి ఈ ఆనందం మైదానంలో ఉన్నటు వంటి అనుచరుల ఆనందం కంటే చాలా గొప్పది.

(దర్సుల్ ఖుర్ఆన్ ,5 రమజానుల్ ముబారక్ 16, ఫిబ్రవరి 1994)

మొత్తానికి ఒక వైపు, ఘోరపరాజయాన్ని చవిచూసిన అవిశ్వాసుల సైన్యం వెనుదిరిగి పారిపోతున్నది. మరోవైపు, పర్వత మార్గంలో మోహరించిన 50 మంది ముస్లిం యోధులలో సుమారు 40 మంది తమ స్థానాలను విడిచిపెట్టి క్రిందికి దిగి వచ్చారు. ఆ సమయంలో, ఇంకా ఇస్లాంను స్వీకరించని ఖలీద్ బిన్ వాలిద్ ఆ కనుమను పరిశీలించి చూడగా, చాలా మంది విల్లువీరులతో నిండిఉన్న ఆ కనుమ ప్రాంతం ఖాళీగా కనిపించింది. అక్కడ కేవలం కొంత మంది మాత్రమే ఉన్నారు. ఆ దృశ్యాన్ని చూడగానే అతను ఇక్రిమా బిన్ అబూ జహల్‌ను తనతో కలుపుకొని తమ వెంటనే తన అశ్విక దళాన్ని తీసుకొని వెనుదిరిగాడు. వారు పర్వత మార్గానికి చేరుకుని, మిగిలిన కొద్దిమంది విల్లు వీరులపై దాడి చేశారు. ఈ దాడి చాలా తీవ్రంగా ఉంది, వారు ఒక్క దాడిలో వారి నాయకుడైన హజ్రత్ అబ్దుల్లా బిన్ జుబైర్ రజితో సహా మిగిలిన విల్లు వీరులందరిని చంపారు. వారు హజ్రత్ అబ్దుల్లా బిన్ జుబైర్ రజి దేహాన్ని ఛిద్రం చేశారు, అంటే వారు అతని చేతులు, కాళ్ళు మరియు అతని శరీరంలోని ఇతర భాగాలను నరికివేశారు. తరువాత, ఖురైష్‌ల యొక్క ఈ సైన్యం క్రిందికి దిగి, అకస్మాత్తుగా ముసల్మానులను ముట్టడించింది.

ఆ సమయంలో, ముస్లింలు అజాగ్రత స్థితిలో యుద్ధ సంపదను ఏకం చేయడం మరియు విగ్రహారాధకులను ఖైదీలుగా బంధించు పనిలో నిమగ్నమై ఉన్నారు. అకస్మాత్తుగా విగ్రహారాధకుల ఈ అశ్విక దళం ముస్లింలపై దాడి చేసింది. వారు ఉజ్జా మరియు హుబల్ విగ్రహాల నినాదాలు చేయడం ప్రారంభించారు, ఇది ఉహుద్ రోజున విగ్రహారాధకుల నినాదం. వారు ముస్లింల వద్దకు చేరుకోని వారు ఆశ్చర్యంలో ఉండగానే వారిని తమ ఖడ్గాలతో నరకడం ప్రారంభించారు. తీవ్ర భయాందోళనలో ఉన్న ముస్లింలు తమకు తోచిన దిశలో పరుగెత్తడం ప్రారంభించారు. వారు సేకరించిన యుద్ధ సంపదను మరియు ఖైదీలను వదిలివేసి, నలు దిశలలో పరుగెత్తటం ప్రారంభించారు. వారి వరుసలు నిలువలేదు మరియు వారి క్రమబద్ధత విచ్ఛిన్నమైంది. ఎవరు ఎక్కడున్నారో ఎవరికి తెలియని పరిస్థితి. అప్పటి వరకు, విగ్రహారాధకుల జెండా నేలపై పడి ఉంది. అయితే, పరిస్థితుల్లో మార్పును చూసిన అమ్రా బిన్త్ అల్కమా అనే మహిళ దానిని ఎత్తుకుని పైకి లేపింది. ఆమె విగ్రహారాధకులకు వెనుదిరగమని కేకలు వేయడం ప్రారంభించింది. విగ్రహారాధకులు పారిపోతుండగా, వారు తమ జెండాను ఎగురవేయడం చూసి, యుద్ధం యొక్క ఆటుపోట్లు మారిందని గ్రహించారు. వారు వెంటనే వెనక్కి తిరిగి తమ జెండా చుట్టూ గుమిగూడారు. (సీరతుల్ హలబియ్యత్, సంపుటి 2, పేజి 308, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

ఒక రచయిత ఇలా వ్రాశాడు: "అమ్రా బిన్త్ అల్కమా అనే స్త్రీ రక్తపు మరకలలో, దుమ్ములో పడిఉన్న ఖురైష్‌ల జెండాను పట్టుకుని పైకి లేపింది. ఆమే దానిని చాలా వేగంగా ఊపడం ప్రారంభించింది మరియు యుద్ధభూమి నుండి పారిపోతున్న వారిని నిందించడం ప్రారంభించింది. మక్కా అవిశ్వాసులు వెనక్కి తిరిగి రావడానికి ఆమె వారిని పిలిచింది. ఈ విధంగా, ఖురైష్‌ల యొక్క ఓడిపోయిన సైన్యం మరోసారి ఉహద్ మైదానంలో తిరిగి సమావేశమైంది మరియు వారు ముస్లిం సైన్యాన్ని చుట్టుముట్టారు. ముస్లింలు ఇకపై ఏ ప్రమాదం లేదని భావించి తమ యుద్ధ క్రమంను వీడినారు. కాబట్టి వారు తమ వరుసలలో లేరు, అందువల్ల వారు చెల్లాచెదురుగా ఉన్నారు. (దాయిరే మా'ఆరిఫ్ సిరత్ ముహమ్మద్ (స) వాల్యూం. 6 లాహోర్, పాకిస్తాన్: బజామ్ ఇక్బాల్, పేజీలు. 486-487)

ఆ రోజున, పెద్ద సంఖ్యలో ముస్లింలు అమరవీరులైనారు. వారు సాధించిన విజయం ఇప్పుడు ఓటమి రూపంలో విచారణగా మారింది.ఆ సమయంలోని సన్నివేశాలను వివరిస్తూ, ఒక రచయిత ఇలా వ్రాశాడు: " విల్లు వీరుల పొరపాటు ముస్లింల యుద్ధ క్రమంను విచ్ఛిన్నం చేయడానికి మరియు చెల్లాచెదురుగా మారడానికి దారితీసింది. తమ చేతుల్లో ఉన్న యుద్ధ సామాన్లను విసిరి అయోమయ స్థితిలో ఒకరిపై ఒకరు దాడికి దిగారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చంపబడ్డారని విగ్రహారాధకుల కేకలు విన్న తర్వాత వారిలో చాలామంది ఎక్కడికి వెళ్లాలో తెలియక తికమక పడ్డారు. చాలా మంది ముస్లింలు వారి తోటి సోదరులచే ప్రమాదవశాత్తు చంపబడిన గొప్ప విచారణ సమయం. కొంతమంది ముస్లింలు అనుకోకుండా అయోమయం కారణంగా ఇతర ముస్లింలను చంపారు. వ్యవస్థీకృతమైన శత్రు సైన్యం తిరిగి ఖలీద్ నాయకత్వంలో దాడి చేసినప్పుడు సైన్యం సంఖ్యాపరముగా ఎక్కువగా ఉన్నందున తక్కువగా ఉన్న ముస్లింలను నాశనం చేస్తుందని, వారందరూ చంపబడతారని అవిశ్వాసులు భావించారు. (ముహమ్మద్ అహ్మద్ హాష్మీ, ఘజ్వత్ ఉహుద్ కరాచీ, పాకిస్తాన్: నఫీస్ అకాడమీ, 1989 పేజీలు. 140-141)కానీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన దయను ప్రసాదించాడు మరియు శత్రువు కోరుకున్నట్లు జరుగలేదు.

ప్రమాదవశాత్తూ ముస్లింల చేతిలో అమరులైన హజ్రత్ హుజైఫ రజి తండ్రి యమాన్ రజి గురించి ఇలా వ్రాయబడింది. అనుకోకుండా సహచరుల్ ఒకరినొకరు చంపుకున్న ఘటనకు ఒక ఉదాహరణ హజ్రత్ హుధైఫా రజి తండ్రి యమాన గారు నిలిచారు. ముస్లింలు ఒక అపార్థం కారణంగా వారిని హత మార్చినారు. ఇబ్నే ఇస్‌హాఖ్ ఇలా పేర్కొన్నాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహుద్ యుద్ధానికి బయలుదేరినప్పుడు, సాబిత్ బిన్ వక్షా మరియు హుసైల్ బిన్ జాబిర్, వీరి పేరు యమాన, వీరు హుదైఫా బిన్ యమాన యొక్క తండ్రి, వారు వృద్ధులు కావడంతో, ముస్లిం మహిళలు మరియు పిల్లలు ఆశ్రయం పొందిన కోటను వారిని కాపలాగా ఉంచారు. వారిలో ఒకరు మరొకరితో, "మీరు దేని కోసం ఎదురు చూస్తున్నారు?" వృద్ధ సహచరులిద్దరూ కోట లోపల ఉన్నారు, వారు పరస్పరం మాట్లాడుకొనుచున్నారు. "మనం దేని కోసం ఎదురు చూస్తున్నాము? వయసు మీరినందున మనకు ఎక్కువ సమయం లేదు. ఈ రోజు మనం చనిపోకపోతే, రేపు మనం చనిపోవడం ఖాయం. మనం మన ఖడ్గాలను పైకెత్తకూడదా? రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్లకూడదా? బహుశా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మనకు అమరత్వంను అనుగ్రహించవచ్చును. అప్పుడు వారిద్దరూ తమ ఖడ్గాలను పట్టుకుని, అవిశ్వాసులపై దాడి చేసి, గుంపులో కలిసిపోయారు. అనగా ముసల్మానులకు తెలిసిన విషయం ఏమిటనగా వీరు ఇద్దరు వృద్ధ సహచరులు యుద్ధంలో పాల్గొనలేదు. మదీనాలోనే ఉన్నారు. కాని వీరు మాత్రం యుద్ధభూమికి చేరుకున్నారు మరియు పోరాడుతున్నారు. అందువల్ల, ముస్లింలు వారిని వెంటనే గుర్తించలేకపోయారు. వారు ఎవరో తెలియదు. సాబిత్ బిన్ వక్షా అవిశ్వాసులచే బలిదానం చేయబడ్డాడు, కాని హుదైఫా రజి తండ్రి ప్రమాదవశాత్తూ ముస్లింలచే చంపబడ్డాడు. హుదైఫ రజి ఇలా అన్నాడు: "దేవుని ప్రమాణం! వీరమరణం పొందిన ఇతడే నా తండ్రి." (అతను చూడటానికి వెళ్ళినప్పుడు అతడు తన తండ్రి అని అతను గ్రహించాడు.) ముస్లింలు ఇలా సమాధానమిచ్చారు: "దేవుని ప్రమాణం! మేము అతన్ని గుర్తించలేదు మరియు పొరపాటున అతన్ని చంపాము. నిజమే, వారు నిజం మాట్లాడారు. హుదైఫ ఇలా అన్నాడు: "దయ చూపేవారిలో దేవుడు అత్యంత దయగలవాడు కాబట్టి దేవుడు నిన్ను కరుణిస్తాడు." తరువాత, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లింలు ప్రమాదవశాత్తూ తన తండ్రిని చంపినందుకు హుదైఫా కు పరిహారంను ఇవ్వమని ఆదేశించాడు, కాని అతను దానిని తీసుకోవడానికి నిరాకరించాడు మరియు ముస్లింలను క్షమించాడు. దీని కారణంగా, దేవుడు మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ముస్లింల దృష్టిలో హుదైఫ గౌరవం మరియు అభిమానం బాగా పెరిగింది. (సీరతున్నబవియ్యత్ లి ఇబ్నే హష్షామ్ పేజీలు 537-538, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

ఈ యుద్ధంలో హజ్రత్ హంజా రజి కూడా వీరమరణం పొందారు. వారిని గురించి ఇలా వ్రాయబడింది. ఉమైర్ బిన్ ఇషాక్ ఇలా ఉల్లేఖించారు. ఉహుద్ యుద్ధలో, హంజా బిన్ అబ్దుల్ ముత్తలిబ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు రెండు ఖడ్గాలతో పోరాడుతున్నారు. ఆ సమయంలో వారు "నేను అల్లా సింహాన్ని!" ఇలా చెబుతూ, ఒక్కోసారి ముందు వెళ్ళేవారు, ఒక్కోసారి వెనక్కి వెళ్లేవారు. అలా పోరాడుతున్న సమయంలోనే వారు జారిపోయారు. వారిని ఇగ్రోజాతికి చెందిన అస్వద్ అతనిని చూశాడు. అబూ ఉసామా ఇలా పేర్కొన్నాడు. అతను లక్ష్యం తీసుకుని తన బల్లెము విసిరి వారి రజిను హతమార్చినారు. (తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పేజి 8, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

దీని గురించి హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి ఇలా వ్రాశారు: "హజ్రత్ హంజా రజి గారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వంత పిన్నాన్న అయినప్పటికి ఇరువురు ఒకే తల్లి పాలు త్రాగినందున వారు హుజూర్ (స) పెంపుడు సోదరులుగా ఉండేవారు. వారు రజి వీరత్వంతో పోరాడారు. వారు ఎటువైపు తిరిగినా, అటువైపు ఖురైషుల శవాలు కుప్పలు కుప్పలుగా పడిపోయేవి. అయితే, శత్రువులు కూడా వారిపై మెరుపుదాడికి దిగుటకు అవకాశం కోసం చూడసాగారు. జుబైర్ బిన్ ముతీమ్ ప్రత్యేకంగా వహ్షి అనే అబిస్సినియన్ బానిసను తన వెంట తీసుకువచ్చాడు మరియు తన పిన తండ్రి అయినా తైమా బిన్ అద్దీను బదర్ యుద్ధంలో ఖడ్గపు దాడితో చంపిన హంజాను ప్రతీకారముగా ఏదో ఒక విధముగా చంపమని, అలా చంపినచో నిన్ను విడిపిస్తానని వాగ్దానం చేశాడు. అందుకని, వహ్షి ఎక్కడో దాక్కుని అతనిని పొంచి ఉన్నాడు. హజ్రత్ హంజా ఒకరిపై దాడి చేసి, ఈ స్థలం గుండా వెళుతున్నప్పుడు, హంతకుడు మంచి లక్ష్యం తీసుకొని తన చిన్న బల్లెమును వారి బోడ్డు క్రింద విసిరాడు, అది వెంటనే శరీరంలోకి చొచ్చుకుపోయి వారి రజి శరీరం నుండి బయటికి వచ్చింది. హంజా తడబడుతూ నేలపై పడిపోయాడు, కానీ మళ్లీ నిలబడే శక్తిని కూడగట్టుకుని వహ్షి వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించాడు, కానీ మళ్లీ నేలపైకి జారిపడి తన ప్రాణాలను విడిచారు. ఆ విధంగా, ముస్లిం సైన్యం యొక్క బలమైన స్తంభం బద్దలైంది.

హంజా రజి చంపబడ్డారని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలియజేసినప్పుడు, హుజూర్ (స) చాలా బాధపడ్డారు. తైఫ్ ఘజ్వా తరువాత, హంజా హంతకుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుకు వచ్చినప్పుడు, హుజూర్ (స) అతనిని క్షమించినప్పటికీ, హంజాపై హుజూర్ (స)కు ఉన్నటువంటి ప్రేమ కారణంగా, వహ్షిని ఇకపై తన ముందుకు రాకూడదని ఆదేశించారని ఒక కథనంలో గలదు.

ఆ సందర్భంలో, ఏ చేతితోనైతే నేను దేవుని ప్రవక్త గారి పిన్నాను చంపినానో, అదే చేతితో ఇస్లాం యొక్క అతి పెద్ద శత్రువును చంపిన తరువాతనే తాను విశ్రాంతి తీసుకుంటానని ఆ వహ్షి తన హృదయంలో నిశ్చయించుకున్నాడు. (ఆ సమయంలో అతను ముస్లిం అయ్యాడు, ఫలితముగా అతడి అవగాహన మార్పింది.) కావున హజ్రత్ అబూ బకర్ రజి యొక్క ఖిలాఫత్ కాలంలో, యమామా యుద్ధంలో, అతను ప్రవక్తత్వపు అసత్యపు వాగ్దాత అయిన ముసైలిమా కజ్జాబ్‌ను చంపడం ద్వారా ఈ ప్రతిజ్ఞను నెరవేర్చారు. (సీరత్ ఖాతమున్-నబియ్యీన్, హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్, పేజీలు. 492-493)

హజ్రత్ హంజా రజి మృతదేహం పట్ల చాలా అగౌరవంగా ప్రవర్తించారు. అబూ సుఫ్యాన్ భార్య హింద్ ఉహుద్ రోజున సైన్యంతో వచ్చిందని ఒక కథనం.

బదర్ యుద్ధంలో హ్రజత్ హంజా రజి చేత చంపబడిన తన తండ్రికి ప్రతీకారం తీర్చుకోవడానికి హ్రజత్ హంజా రజి కాలేయాన్ని నమిలేస్తానని ఆమె ప్రమాణం చేసింది. పరిస్థితి అలా మారినప్పుడు మరియు హ్రజత్ హంజా రజి అమరవీరుడు అయినప్పుడు, విగ్రహారాధకులు మృతదేహాలను వికృతీకరించారు. వారి ముక్కు మరియు చెవులు మొదలైనవి కత్తిరించడం ప్రారంభించారు. వారు హ్రజత్ హంజా రజి యొక్క కాలేయం యొక్క కొంత భాగాన్ని తీసుకురాగా, హింద్ దానిని నమలడం ప్రారంభించింది అయితే, ఆమె దానిని మింగలేక బయటకు ఉమ్మి వేసింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ సంఘటన గురించి తెలిసినప్పుడు ఇలా అన్నారు. " హంజా శరీరంలోని ఏ భాగాన్ని కూడ తాకకూడదని అల్లాహ్ అగ్నిని నిషేధించాడు" (ఇబ్న్ సాద్, అత్తబ్ఖాతుల్-కుబ్రా, వాల్యూం. 3 బెహ్రూత్, లెబనాన్: దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, 1990 పేజి. 8)

ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ హంజా రజి భౌతికకాయం వద్దకు చేరుకొని ఎంతో భావోద్వేగానికి గురి అయినారు. మరియు హుజూర్ (స) వారికి ఉన్నతమైన స్థాయి లభించు శుభవార్తను అందించు విషయంను గూర్చి ఒక కథనము ఇలా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ హంజా రజి మృతదేహాన్ని సందర్శించినప్పుడు వారి రజి కాలేయం కత్తిరించబడి నమిలి ఉమ్మివేయబడినట్లు చూశారు. ఇబ్న్ హిషామ్ ఇలా తెలిపాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ హంజా రజి బౌతికకాయం వద్ద నిలబడినప్పుడు ఇలా అన్నారు. ఓ హంజా! నీకు కల్గినటు వంటి ఇంతటి ఘోరమైన అవమానం వలన నాకు చాలా బాధ కల్గింది. నేను ఇంతకంటే ఎక్కువ బాధించు ఘటనను ఇంత వరకు చూడలేదు. మరల హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. జిబ్రాయిల్ అలైహిస్సలాం వచ్చి నాతో ఇలా అన్నాడు. హంజా బిన్ అబ్దుల్ ముత్తలిబ్‌ను 7 ఆకాశాలలో అల్లాహ్ మరియు అతని ప్రవక్త యొక్క సింహం అని లిఖించబడింది. (సీరత్ ఇబ్న్ హిషామ్, పేజి 395 దార్ ఇబ్నే హజం బెహ్రూత్, 2009)

హ్రజత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి ఇలా పేర్కొన్నారు, " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఉన్నటు వంటి శత్రువులలో హింద్ కూడా ఒకరు. ఆమె ఎంత తీవ్రమైన శత్రువు, ఉహుద్ రోజున ఆమె ద్విపదలు చదివి ముస్లిం సైన్యంపై దాడి చేయడానికి ఖురైష్‌సైన్యంలో ఉత్సాహాన్ని రేకెత్తించింది. యుద్ధంలో ముస్లిమ్‌లకు ఒక భయంకరమైన సంఘటన ఎదురైనప్పుడు ఆమే ఇలా ప్రకటించింది. ఏ వ్యక్తి అయితే ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పిన్నాన్న హ్రజత్ హంజా కాలేయాన్ని నా వద్దకు తీసుకవస్తారో, అదే విధముగా అతని చెవులు మరియు ముక్కును కత్తిరించి తీసుకవస్తారో నేను వారికి బహుమతిని ఇస్తాను. కావున హ్రజత్ హంజా మృతదేహాన్ని సరిగ్గా ఆ విధంగానే అవమాన పరిచారు. యుద్ధం తరువాత,రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తమ పిన్నాన్న బౌతికకాయం పట్ల ఈ విధముగా వ్యవహరించారని తెలిసినప్పుడు హుజూర్ (స) చాలా ప్రభావితమయ్యారు మరియు ఇలా అన్నారు, 'శత్రువు ఈ క్రూరమైన చర్యను ప్రారంభించాడు మరియు నేను కూడా ఇప్పుడు వారితో ఇలాగే వ్యవహరిస్తాను. ' అప్పుడు అల్లాహ్ తాలా "వారి క్రూరత్వం ప్రదర్శించినప్పటికి మీరు అలా ప్రవర్తించకూడదని, బదులుగా వారిని క్షమించాలని" దైవవాణిని అవతరింపజేశాడు. (తఫ్సీర్-ఎ-కబీర్, వాల్యూం. 6, పేజీలు. 353-354, సూరా అన్-నూర్ యొక్క 47వ సూక్తి) అందువల్ల, ఇస్లాంలో ఇటువంటి చర్య నిషేధించబడింది.

హ్రజత్ హంజా సోదరి సహనం, తృప్తి మరియు విధేయతకు నిజంగా గొప్ప ఉదాహరణను చూపే సంఘటన కూడా ఉంది. హ్రజత్ జుబైర్ రజి ఇలా తెలిపాడు. ఉహద్ యుద్ధం ముగిసే సమయానికి, ఒక మహిళ చాలా వేగంగా ముందుకు రావడం కనిపించింది. ఆమె అమరవీరుల మృతదేహాలను చూడటానికి దగ్గరగా ఉంది, మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఆ స్త్రీ మృతదేహాలను చూడటం ఇష్టం లేదు, ఎందుకంటే హ్రజత్ హంజా రజి తీవ్రంగా ఛిద్రం అయ్యారు. అందువల్ల, హుజూర్ (స) ఆమెను ఆపమని ఆదేశించారు. హ్రజత్ జుబైర్ రజి ఇలా తెలిపారు. నేను జాగ్రత్తగా చూశాను. అప్పుడు ఆమే తన తల్లి హ్రజత్ సఫియ్య అని గ్రహించాను. అందువలన, నేను ఆమె వద్దకు పరుగెత్తుకుంటూ వెళ్లి, ఆమె అమరవీరుల మృతదేహాలను చేరుకోకముందే ఆమెను కలిశాను. అతన్ని చూడగానే, ఆమె అతని ఛాతీపై చేతులు వేసి, అతన్ని వెనక్కి నెట్టింది - ఆమె చాలా బలమైన మహిళ. ఆమె "పక్కకు కదలండి, నేను మీ మాట వినను" అని చెప్పింది. అమరవీరుల మృతదేహాలను చూడకూడదని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారని హ్రజత్ జుబైర్ రజి ఆమెకు తెలియజేశారు. అది విన్న ఆమె వెంటనే ఆగిపోయింది. ఆమె తన వెంట తెచ్చుకున్న రెండు గుడ్డ ముక్కలను తీసి, "నా సోదరుడు హమ్జా అమరుడైన వార్త అందడంతో అతని కోసం నేను తెచ్చిన రెండు వస్త్రపు ముక్కలు ఇవి. అతన్ని ఈ వస్త్రంలోనే పాతిపెట్టండి. ఆమె మొదట తన కొడుకు మాట వినలేదు మరియు అతనిని దూరంగా నెట్టివేసింది, కానీ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమని ఆమెకు చెప్పినప్పుడు, ఆమె వెంటనే విధేయతతో ఆగిపోయింది. ఆమె రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సూచనలను విన్నప్పుడు, ఆమెకు అపారమైన దుఃఖం కలిగి ఉన్నప్పటికీ, ఆమె తనను తాను అదుపు చేసుకుంటూ విధేయతను ప్రదర్శించింది.

ఆ తర్వాత ఆమె ఇలా విన్నవించుకున్నది. మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేయండి. "నేను ఇక ముందుకు వెళ్లను, ఇక్కడే ఆగిపోతాను. కాని మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేయండి. "నా సోదరుడు హంజా హతమార్చబడ్డాడు మరియు అవిశ్వాసులు అతని శరీరాన్ని ఛిద్రం చేశారనే విషయం నాకు తెలుసు. నేను కేవలం అతనిని చూడాలను కుంటున్నాను, నేను అతనిని చూసిన తరువాత ఏడవనని , కేకలు వేయనని మరియు సహనాన్ని ప్రదర్శిస్తానని వాగ్దానం చేస్తున్నాను." హ్రజత్ జుబైర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు విన్నవించుకోగా, హుజూర్ (స) ఆమెను చూడటానికి అనుమతించారు. హ్రజత్ సఫియ్య రజి ముందుకు వెళ్లి తన సోదరుడి మృతదేహం పక్కన కూర్చున్నారు. వీర సింహాల వంటి అమరవీరుల మృతదేహాలను చూడగానే, ఆమె కళ్లలో నుండి కన్నీరు కారింది, కానీ ఆమె ఒక్క మాట కూడా మాట్లాడలేదు.

ఒక కథనం ప్రకారం, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వారితో పాటు వెళ్ళారు, వారి ప్రక్కనే కూర్చున్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కళ్ళ నుండి కూడా కన్నీళ్లు కారడం ప్రారంభించాయి. ఈ ధైర్యవంతురాలు మరియు చాలా ఓపికగా ఉన్న సోదరి తన కన్నీళ్ల ద్వారా తన ప్రేమను వ్యక్తం చేసి, ఆపై లేచి నిలబడి తన కొడుకుతో ఇలా చెప్పింది, "నేను నా సోదరుడి కోసం రెండు వస్త్రములను కొన్నాను (ఇది ముందుగా చెప్పినట్లు). అతని అమరత్వం గురించి నాకు ఇప్పటికే వార్తలు వచ్చాయి అందుకే, నేను ఇక్కడికి వచ్చాను. అతన్ని ఈ వస్త్రములోనే పాతిపెట్టండి. కథకుడు మరల ఇలా తెలిపాడు. హ్రజత్ హంజా రజిను రెండు వస్త్రములలో చుట్టబోతుండగా, అతని పక్కన ఒక అన్సారీ సహచరుడు కూడ పడి ఉన్నాడు. హ్రజత్ హంజా రజి వలే అతని శరీరం కూడా ఛిద్రమైంది. కథకుడు మరల ఇలా తెలిపాడు "అన్సారీ సహచరుడికి ఒక్క వస్త్రము కూడ లేకుండెను. హ్రజత్ హంజా రజిను రెండు వస్త్రాలలో ఖననం చేయడం మాకు అవమానంగా అనిపించింది. ఆ విధంగా, మేము హ్రజత్ హంజా రజిను ఒక వస్త్రములో మరియు అన్సారీ సహచరుడిని మరొకదానిలో పాతిపెట్టాలని నిర్ణయించుకున్నాము. వాటిలో ఒకటి మరొకటి కంటే పొడవుగా ఉన్నది. ఆ విధంగా, మేముచిట్టీలు వేశాము. రెండింటిలోఎవరికి ఏ వస్త్రము వచ్చినదో వారిని అందులో సమాధి చేశాము. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 1, పుట 452, హదీస్ 1418, ఆలముల్ కుతుబ్ బెహ్రూత్) ( సేకరణ ఖుత్బాతే తాహిర్, జల్సా సాలాన తఖారీర్, ఖిలాఫత్ సే ఖబల్, పేజి 364-365, తాహిర్ ఫౌండెషన్ 2006)

హ్రజత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి ఇలా పేర్కొన్నారు: "అవిశ్వాస సైన్యం ఆందోళన చెందడం చూసి, హ్రజత్ హంజా రజి వారి వరుసల మధ్యలోకి ప్రవేశించారు. అప్పటికే ఒక విధముగా ముసల్మానులకు విజయం లభించినది. ఆ సమయంలోనే అబ్దుల్లా బిన్ జుబైర్ రజి గారి తోటి సైనికులు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలను విస్మరించి యుద్ధ సంపదను ప్రోగు చేయాలనే ఆలోచనలతో వారి స్థానాన్ని వీడి క్రిందికి దిగి వచ్చారు. శత్రువులు ఆ ప్రాంతం ఖాళిగా ఉండడాన్ని గమనించి తమ సైన్యాన్ని తీసుకొని ముస్లిం సైన్యంపై వెనుకనుండి దాడి చేశారు. భీకర యుద్ధం జరిగింది. హ్రజత్ అమీర్ హంజా రజి మరియు అబ్దుల్లా బిన్ జుబైర్ రజి వీరమరణం పొందారు. హ్రజత్ అలీ రజి, హ్రజత్ ఉమర్ రజి మరియు హ్రజత్ అబూ బకర్ సిద్దిఖ్ రజి కూడా గాయపడ్డారు. అబూ సుఫ్యాన్ భార్య హింద్ బిన్త్ ఉత్బా, అమీర్ హంజా రజి కాలేయాన్ని తెరిచి నమలింది, అయితే ఆమె, వీరమరణం పొందిన ముస్లింల చెవులు మరియు ముక్కులను ఛిద్రం చేసి, వాటితో తన మెడలో ధరించే హారాన్ని తయారు చేసింది. తమ అమరవీరుల మృతదేహాలను ఈ విధంగా వికృతీకరించడం చూసి ముస్లింలు కోపోద్రిక్తులయ్యారు, చివరికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడఎంత ఉద్వేగానికి లోనయ్యారు మరియు కలత చెందారు. కావున హుజూర్ (స) ఇలా అన్నారు. ఇకపై మీరు విజయం సాధించినప్పుడల్లా ముస్లింలు కూడ అవిశ్వాసుల దేహాలను అదే విధంగా ఛిద్రం చేయాలని సూచించారు. ఈ క్రమంలోనే తన ప్రియమైన పిన్నాన్న అమీర్ హంజా రజిను చూస్తూ ఇలా అన్నారు....... నీకు బదులుగా 70 మంది అవిశ్వాసుల మృతదేహాలను కూడ ఛిద్రం చేస్తాను. కాని దయాగుణ స్వభావం తాత్కాలిక మానవ ఉద్వేగంపై ఆధికత్యను చాటడం వలన ఈ సూక్తి అవతరణకు కారణంగా నిలిచింది. ఇన్ ఆఖబ్‌తుమ్ ఫ ఆఖిబూ బి మిస్‌లి మా ఊఖిబ్‌తుం బిహి వల ఇన్ సబర్‌తుం లహువ ఖైరున్ లిస్సాబిరీన్ అనగా ''మీరు అణచివేతదారులను

| **అహ్‌దీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)*

| **అహ్‌దీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చోవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)*

శిక్షించాలని కోరుకుంటే, మీకు ఎంతవరకు అన్యాయం జరిగిందో అంతవరకే వారిని శిక్షించండి. అయితే మీరు ఓపిక చూపిస్తే, నిశ్చయంగా, ఓపిక పట్టేవారికి అదే ఉత్తమమైనది. (అన్నహల్:127) "ఈ పరిస్థితుల్లో ఈ స్థితిలో సహనం ప్రదర్శించాలా? అల్లా పవిత్రుడు. ఇది నిజం: వమా అర్సల్‌నాక ఇల్లా రహ్మతన్ లిల్‌ఆలమీన్. (అన్బియా:108) "'మరియు మేము నిన్ను ప్రజలందరికీ దయమయునిగా పంపాము.' ఇక్కడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలందరికీ దయమయుడు అని ఇక్కడ కొనియాడడం జరిగింది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి ఇలా పేర్కొన్నాడు, "ఆ రోజు నుండి, అన్ని ఇతర జాతులలో కొనసాగుతున్న ఈ దుర్మార్గమైన ఆచారం అనగా  చనిపోయిన వారి మృతదేహాలను నాశనం చేయడం మరియు వికృతీకరించడం అనేది  ముస్లింలలో పూర్తిగా నిషేధించబడినదిగా పరిగణించబడింది మరియు ఈ గౌరవం ఇస్లాంకు ప్రత్యేకమైనది. ఆ యుద్ధంలో ముస్లింలు పెను విషాదాన్ని ఎదుర్కొన్నారు, అబ్దుల్లా బిన్ జుబైర్ రజి మిత్రుల పొరపాటు వల్ల ఈ దురదృష్టం ఏర్పడింది. ఏది ఏమైనప్పటికీ, కపటవాదులు మరియు యూదుల యొక్క శత్రుత్వం మరియు వ్యతిరేకత స్పష్టంగా బహిర్గతమైనది.  నిజాయితీ గల ముస్లింలు ప్రత్యేకించబడ్డారు. (ఫస్ల్-ఉల్-ఖితాబ్, భాగం 1, పేజీలు. 126-127)

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా పేర్కొన్నారు: " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శత్రువులలో  హిందా ఒకరు, (ఆమెను ఉర్దూలో 'హిందా' అని పిలుస్తారు, అయితే ఆమె అసలు పేరు హింద్). ఆమె ఎంత తీవ్రమైన శత్రువనగా ఉహుద్ యుద్ధం సందర్భంలో ముస్లిం సైన్యంపై దాడిచేయమని ప్రజలను ప్రేరేపించడానికి ఆమె పద్యాలను పాడేది. ముస్లిం సైన్యం దుర్బలమైన స్థితిలో ఉన్నప్పుడు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పిన్నాన్న  హజ్రత్ హంజా రజి గారి కాలేయాన్ని తన వద్దకు ఎవరు తీసుకువస్తారో మరియు అతని చెవులు మరియు ముక్కులను కూడా కత్తిరించి తన వద్దకు తీసుకువస్తే,  వారికి బహుమతి ఇస్తానని ప్రకటించింది.  అందుకే, హజ్రత్ హంజా రజి మృతదేహం పట్ల అలాగే వ్యవహరించారు.  యుద్ధం ముగిసిన తరువాత, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ పిన్నాన్న  ఈ విధంగా వికృతమయ్యాడని తెలుసుకున్నప్పుడు, వారు (స) సహజంగానే చాలా బాధను అనుభవించారు. మరియు ఇలా అన్నారు, 'శత్రువు ఇంత క్రూరంగా ప్రవర్తించినప్పుడు, నేను కూడా వారితో అదే పద్ధతిలో ప్రవర్తిస్తాను. .'  అయితే అప్పుడు అల్లాహ్ తాలా " వారు ఇంత క్రూరంగా ప్రవర్తించినప్పటికీ, మీరు మాత్రం అటువంటి చర్యలకు పాల్పడవద్దని  మరియు బదులుగా క్షమాగుణంతో వ్యవహరించాలని " దైవవాణిని అవతరింపజేశాడు.  (తఫ్సీర్-ఎ-కబీర్, సంపుటి 6, పేజీలు. 353-354)

మిగిలిన వివరాలు తదుపరి జుమా ప్రసంగంలో వివరిస్తాను. ఇన్షా అల్లాహ్.

పాలస్తీనా ప్రజల కోసం ప్రార్థనలు కొనసాగించాలని నేను సభ్యులకు గుర్తు చేస్తున్నాను. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దౌర్జన్యంకు వ్యతిరేకముగా న్యాయబద్ధముగా వ్యవహరించు భాగ్యాన్ని ప్రపంచానికి కల్పించుగాకా!.  దీనికి వ్యతిరేకంగా గళం విప్పుతున్నప్పటికీ, అన్యాయాలు జరుగుతున్నాయని ప్రజలు కూడా మాట్లాడుతున్నప్పటికీ, ఇజ్రాయెల్ ప్రభుత్వానికి అందరూ భయపడుతున్నట్లు కనిపిస్తోంది. పాశ్చాత్య ప్రపంచం సహజంగానే ముస్లిం ప్రపంచానికి వ్యతిరేకంగా ఉంటుంది.   మరియు వారిపై ద్వేషాన్ని కలిగి ఉంటుంది, దాని కారణంగా వారు ముస్లింపై జరుగుతున్న అన్యాయాలను ఆపాలని కోరుకోరు, లేదా అన్యాయాలను అంతం చేయడానికి అవసరమైన ప్రయత్నాలు చేయడం లేదు. అమాయక చిన్నారులు, మహిళలు, వృద్ధులపై ఈ అన్యాయాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. అందువల్ల, మనం వారిని పూర్తిగా విశ్వసించలేము. అయినప్పటికీ, వారు అర్థం చేసుకునేలా సహాయం చేయడానికి మనం కృషి చేస్తూనే ఉండాలి మరియు మనం కూడా ప్రార్థించడం కొనసాగించాలి.

సర్వశక్తిమంతుడైన అల్లా ముస్లిం ప్రపంచానికి తన స్వరాన్ని బలోపేతం చేయడానికి వీలు కల్పించుగాకా!.  తద్వారా వారు తమ గొంతులను పెంచి ఈ అన్యాయాలను అంతం చేయుదురు గాకా!.

జుమా నమాజ్ తరువాత నేను రెండు పరోక్ష అంత్యక్రియల ప్రార్థనలను నిర్వహిస్తాను. మొదటి అంత్యక్రియ ప్రార్థన గాజాకు చెందిన గౌరవనీయమైన షేక్ అహ్మద్ హుస్సేన్ అబూ సర్దానా సాహిబ్ గారిది. ముహమ్మద్ షరీఫ్ ఒదేహ్ సాహిబ్ గారు వారిని గూర్చి ఇలా వ్రాసారు. కొన్ని రోజుల క్రితం గాజాలో జరిగిన బాంబుల దాడి లో మన ఈ అహ్మది మహోన్నతులు షేక్ అహ్మద్ హుస్సేన్ అబు సర్దానా గారు  అమరవీరుడయ్యారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. ప్రస్తుతం గాజాలో జరుగుతున్న యుద్ధంలో వీరమరణం పొందిన మొదటి అహ్మదీయులు వీరు. షేక్ అహ్మద్ అబూ సర్దానా సాహిబ్ వయస్సు సుమారు 94 సంవత్సరాలు. అతను అల్ అజార్ విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రులైన పండితులలో ఒకరు. 1970లో, అతను మరియు అతని స్నేహితులు కొందరు హైఫాను సందర్శించారు. ఆ రోజు ఈద్ కావడంతో, దేవుని ఆజ్ఞ ప్రకారం మరణించిన వ్యక్తి మరియు అతని స్నేహితులు కబాబీర్‌కు వెళ్లారు. తన ఈద్ ప్రసంగంలో, దివంగత మిషనరీ మౌలానా బషీరుద్దీన్ ఉబైదుల్లా సాహిబ్ ఇమామ్ మహదీ యొక్క ఆగమనం గురించి ప్రసంగించారు. ఈ అంశం దివంగత షేక్ అబూ సర్దానా సాహిబ్ గారిలో ఆసక్తిని రేకెత్తించింది. మౌలానా బషీరుద్దీన్ ఉబైదుల్లా సాహిబ్‌తో వివరంగా సమావేశం కావాలని అతను తన పక్కనే కూర్చున్న అహ్మదీ అల్లావుద్దీన్ ఓదే సాహిబ్‌తో చెప్పాడు. ఆ సంభాషణ సమయంలో, అతను మౌలానా సాహిబ్‌తో ఇలా అన్నాడు, "నా జీవితంలో, ఇమామ్ మహదీ యొక్క ఆగమనానికి సంబంధించిన వార్తలను అందుకుంటే, నేను ఖచ్చితంగా  బైఅత్ చేయవలసిందిగా నా దివంగత తండ్రి నాకు సలహా ఇచ్చారు." అందువల్ల, గౌరవనీయులైన షేక్ అహ్మద్ అబూ సర్దానా సాహిబ్ అదే రోజు బైఅత్ చేశారు. ఇది చూసిన అతని స్నేహితులు కొందరు కూడా బైఅత్ చేశారు.  మరణించిన వ్యక్తి తన ప్రాంతంలోని అందరికీ గౌరవనీయమైన పండితుడు. అతని కుటుంబంలో కొంతమంది నిజాయితీ గల అహ్మదీలు ఉన్నప్పటికీ అతనికి పిల్లలు లేరు. బైఅత్  చేసిన తర్వాత, మరణించిన వ్యక్తి తనకు వీలైనప్పుడల్లా కబాబీర్‌ను సందర్శించేవాడు మరియు కబాబీర్‌లోని అహ్మదీస్‌తో సన్నిహితంగా ఉండేవారు.  అతను ఖిలాఫత్ పట్ల చాలా ప్రేమను కలిగి ఉన్నాడు మరియు అతను నిజమైన అహ్మదీ అని వివిధ సందర్భాలలో వ్యక్తపరిచాడు. పవిత్ర ఖురాన్ పట్ల ఆయనకు అసాధారణమైన అనుబంధం ఉంది. అతను సాధారణంగా ఒక వారం వ్యవధిలో పవిత్ర ఖురాన్ పఠనాన్ని పూర్తి చేస్తాడు. నిజానికి అతను రికార్డింగ్ రూపంలో నాకు ఒక సందేశాన్ని అందించాడు, అందులో అతను అదే విషయాన్ని పేర్కొన్నాడు. పాలస్తీనా మాజీ ప్రధాన న్యాయమూర్తి, షేక్ ముహమ్మద్ హుస్సేన్ అబు సర్దానా, దివంగత అహ్మద్ అబు సర్దానా సాహిబ్ సోదరుడు. అతని భార్య అతని రెండవ భార్య, ఆమె కూడా దాడిలో గాయపడింది. సర్వశక్తిమంతుడైన అలాహ్లా ఆమెకు పూర్తిగా స్వస్థతను  చేకూర్చాలని  కోరుకుంటున్నాను.


ఇక్కడ నివాసం ఉంటున్న డాక్టర్ అజీజ్ హఫీజ్ సాహిబ్‌కు, హ్యుమానిటీ ఫస్ట్ తరపున కొన్ని సార్లు అక్కడికి వెళ్లి అబూ సర్దానా సాహిబ్‌ని కలిసే అవకాశం లభించింది. అతను ఇలా తెలిపాడు "నేను అతనిని కలవడానికి వెళ్ళినప్పుడు, అతను నన్ను గౌరవించుటకు నిలబడటానికి ప్రయత్నించాడు. నేను అతన్ని కూర్చోమని అడిగాను. అతను చాలా ఉద్వేగానికి లోనయ్యాడు, మరియు తన బెత్తంతో నన్ను మెల్లగా తాకుతూ, 'నువ్వు ఖలీఫతుల్ మసీహ్ ప్రతినిధివి. నువ్వు నా ముందు నిలబడితే నేనెలా కూర్చోగలను? అని అన్నాడు' అతనికి ఖిలాఫత్ పట్ల అపారమైన గౌరవం, మర్యాదలు ఉండేవి. అప్పుడు అతను నా చేయి పట్టుకుని ఇలా అన్నాడు, ' హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించిన ప్రాంతానికి చెందినవారు మీరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మరియు  ఖిలాఫత్ పట్ల పట్ల ఆయనకున్న ప్రేమ ఎంత గాఢంగా ఉందంటే, వారిని చూసినప్పుడు, నేను కూడా ఏడ్వడం మొదలుపెట్టాను. అప్పుడు, అతను డాక్టర్ సాహిబ్ ఫోన్ ద్వారా నాకు సందేశం కూడా పంపాడు. అతను సందేశాన్ని రికార్డ్ చేసి పంపాలని కోరుకున్నాడు. ఆ సందేశంలోని కొంత భాగాన్ని కూడా ఇక్కడ వివరిస్తాను. అతను నా కోసం పంపిన సందేశంలో, "అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవరూ లేరని నేను సాక్ష్యమిస్తున్నాను మరియు ముహమ్మద్ (స) అతని ప్రవక్త అని నేను సాక్ష్యమిస్తున్నాను. మీకు శాంతి కలుగుగాక!, ఓ ఖలీఫతుల్ మసీహ్ !, నేను వారానికి ఒకసారి, ప్రతి వారం పవిత్ర ఖురాన్ పఠనాన్ని పూర్తి చేస్తాను. ప్రతి ఫజర్ నమాజులో, నేను మీ కోసం ప్రార్థిస్తాను. ఓ నా ప్రియమైన ఖలీఫా, నాకు సహాయం చేసి నన్ను రక్షించు. నేను కష్టమైన ఆధ్యాత్మిక సమస్యలో జీవిస్తున్నాను. అతను ఇంకా ఇలా తెలిపారు "సత్యం కాకుండా ప్రపంచానికి ఏమి కావాలి?" అతను కొనసాగిస్తూ, "నేను మీ సూచనలన్నిటికీ కట్టుబడి ఉన్నాను," ఆపై అతను ఇలా తెలిపారు, "ప్రపంచానికి నిజం తప్ప మరేమీ అవసరం లేదు. అల్లాహ్ మార్గంలో పోరాడటం ఇక్కడ చాలా కష్టం అయితే, నేను దానికి కట్టుబడి ఉన్నాను. 1948లో జరిగిన యుద్ధంలో నేను 38 ఏళ్ల వయసులో పాల్గొన్నాను. నేను మూడు సరిహద్దు యుద్ధాల్లో కమాండర్‌గా పనిచేశాను మరియు సినాయ్‌లో నిరాశ్రయులయ్యాను. మా నాన్న సుప్రసిద్ధ సూఫీ, నా సోదరుడు ముహమ్మద్ ఇక్కడ గాజాలో ప్రధాన న్యాయమూర్తి. నాకు ఇబ్బందులు కలిగించే నా కుటుంబ సభ్యులు ఉన్నారు. వారి మార్గదర్శకత్వం మరియు సంస్కరణ కోసం ప్రార్థించండి. అతను ఇంకా ఇలా అన్నారు, "ఈ జిల్లాలో నాకు కొంతమంది సహచరులు మాత్రమే ఉన్నారు (అప్పుడు అతను వారిలో కొందరికి పేరు పెట్టాడు) వారు నా స్వంత కొడుకులుగా నాకు ప్రియమైనవారు, వారిలో ఒకరు తారిఖ్ అబు దయ్యా సాహిబ్. నాకు సొంత పిల్లలు లేరు." అప్పుడు, వారు మరల దుఆ చేస్తూ ఇలా అన్నారు, (12వ పేజిలో చదవండి)

**వర్తమాన ఖలీఫా వాఖ్యములు**

**"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి  మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "**
**(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)**

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

**సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్**



**SABIR BURQA HOUSE**
**ALL TYPES OF READYMADE BURQA**
**ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు**
**కొరియర్ ద్వారా కూడా పంపబడును**
**CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN**
**CONTACT NO:98884 45694 (SABIR AHMAD)**

# జుమా ప్రసంగము

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధాల్లోని వ్యూహాత్మక నైపుణ్యాన్ని చర్చిస్తూ, మరొక చరిత్రకారుడు ఇలా వ్రాశాడు: "ఈ యుద్ధ వ్యూహం చాలా అద్భుతమైనది మరియు లోతైనది, దీని ద్వారా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం యొక్క సైనిక నాయకత్వం యొక్క నిజమైన ప్రతిభను మేము గ్రహించాము (అంటే హుజూర్ (స) అసాధారణమైన సామర్థ్యాన్ని మేము గుర్తించాము) మరియు ఏ సైన్యాధిపతి అయినా, అతను ఎంత తెలివిగలవాడైనప్పటికీ, హుజూర్ (స) కంటే గొప్ప, శుద్ధి లేదా తెలివైన యుద్ధ వ్యూహం గల ఒకసైన్యాన్ని రూపొందించలేడని స్పష్టమవుతుంది. ఎందుకంటే వారు తన శత్రువులకు వ్యతిరేకంగా ఉహద్ రంగంలో నిలబడినా, సైనిక కోణంలో, వారు తన సైనికులను యుద్ధరంగంలో అత్యంత ప్రభావవంతమైన ప్రదేశంలో ఉంచారు.

విగ్రహారాధకుల సైన్యం తమను తాము 10 వరుసలలో ఏర్పాటు చేసుకున్నారు, అయితే ముస్లిం సైన్యం కేవలం 2 వరుసలలోనే ఉన్నది. మరియు 50 మంది విల్లువీరులను పర్వత మార్గంలో నియమించారు. అయితే యుద్ధరంగంలో ముఖ్యమైన మరియు బలమైన భాగం ముస్లింల వద్ద ఉంది.

సైన్యం వెనుక భాగంలో ఖురైష్ మహిళల గుడారాలు ఉన్నాయి, వారు తమ యోధులను ప్రేరేపించడానికి మరియు ఉద్రేకం కలిగించడానికి మరియు వారి గత అవమానానికి విముక్తిని కోరడానికి బదర్‌లో కోల్పోయిన వారి పేర్లను నిరంతరం డప్పులు కొడుతూ, వారి పేర్లను గుర్తు చేసేవారు.

ఏది ఏమైనప్పటికీ, రెండు సైన్యాల మధ్య యుద్ధం అధికారికంగా ప్రారంభమైంది. ఆ రోజున జనం భీకరంగా పోరుబాట పట్టారు. అబూ దుజానా అన్సారీ రజి, తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి, హంజా బిన్ అబ్దుల్ ముత్తాలిబ్ రజి, అలీ బిన్ అబూ తాలిబ్ రజి, అనస్ బిన్ నజర్ రజి మరియు సాద్ బిన్ రబీఅ రజి వంటి వారు యుద్ధంలో గొప్ప శౌర్యాన్ని ప్రదర్శించారు. సర్వశక్తిమంతుడైన అల్లా ముస్లింలకు తన సహాయాన్ని ప్రసాదించాడు, అతని వాగ్దానాన్ని నెరవేర్చాడు మరియు ముస్లింలు చాలా మంది అవిశ్వాసులను తమ ఖడ్గాలతో చంపారు.

మొత్తానికి హజ్రత్ అబూ దుజనా రజి ఈ ఖడ్గాన్ని తీసుకున్నప్పుడు, వారు ఎంతో గర్వంగా సైన్యం వరుసల మధ్య నడవడం ప్రారంభించారు. ఆ నడకను చూస్తూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లలం ఇలా అన్నారు: **ఇన్న హాజిహీ మిష్‌యతున్ యుబ్‌ఘిజ్‌హ అల్లాహు అజ్జవ జల్లా ఇల్లా ఫీ హాజల్ ముఖామి అనగా** అనగా "అతను నడిచే విధానం ఇలాంటి సందర్భాలలో తప్ప అల్లాహ్ అసంతృప్తికి గురిచేస్తుంది"

**"సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 15 డిసంబర్ 2023 ( 15 ఫతహ్ 1402) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ టెలిపోర్డ్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం" ను (అల్ ఫజల్ ఇంటర్నేషనల్ లండన్ పత్రిక సౌజన్యంతో బదర్ పత్రిక ప్రచురిస్తుంది.)**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివ సల్లం జీవిత చరిత్రకు సంబంధించి ఉహుద్ యుద్ధ ప్రస్తావన కొనసాగుతుంది. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహుద్ మైదానంలో శిబిరాన్ని ఏర్పాటు చేసినప్పుడు, ఉహద్ పర్వతం ముస్లిం సైన్యం వెనుక ఉంది, కావున వెనుక నుండి ముస్లిం సైన్యాన్ని రక్షించింది. అయితే, మరొక దిశలో ఒక పర్వత సురంగమార్గం ఉంది, ఇది శత్రువులకు అక్కడ నుండి దాడి చేయడానికి అవకాశం కల్పిస్తుంది. కాబట్టి, ఈ ప్రమాదం మరియు ఆపదను అంచనా వేసిన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుల్లా బిన్ జుబైర్ రజిను 50 మంది సహచరులతో కూడిన విల్లు బాణాలకు చెందిన విభాగానికి నాయకుడిగా ప్రకటించి, వారిని ఈ పర్వత సురంగమార్గంలో నియమించారు. (సీరత్ ఖాతమున్ నబియ్యీన్ (స) రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి, పేజి 487)

అట్టి విల్లుబాణాలకు చెందిన సభ్యులకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చిన మార్గదర్శకత్వం గురించి, సహీ-బుఖారీలో ఈ క్రింది పదాలు ఉన్నాయి: **ఇన్న రఅయితుమూనా తఖ్‌తఫునా త్తయిరు ఫలా తబ్‌రహూ మకానకుం హాజా హత్తా ఉర్‌సిల ఇలైకుం వ ఇన్ ర అయితుమూనా హజమ్‌నఅల్ ఖౌమ వ అవ్ తఅనాహుం ఫలా తబ్‌రహూ హత్తా ఉర్‌సిల ఇలైకుం.** అనగా, "రాబందులు మా అవశేషాలను చింపివేస్తున్నట్లు మీరు చూసిన నేను మీ వద్దకు వ్యక్తులను పంపే వరకు మీరు మీ స్థానాలను విడిచి రాకండి. అదే విధముగా మేము శత్రువును ఓడించి వారిని అధిగమించామని మీరు చూసిన నేను మీకు సూచించే వరకు మీరు అక్కడి నుండి కదలకండి. " (సహీ-బుఖారీ, కితాబ్ అల్-జిహాద్ వా ఎస్-సియార్, బాబ్ మా యక్రాహు మిన్ అల్-తనాజు' వా ఎల్-ఇఖ్తిలాఫ్ ఫి ఎల్-హర్బ్, హదీస్ 3039)

సహీ-బుఖారీ యొక్క మరొక కథనంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: " మేము శత్రువును ఓడించడాన్ని మీరు చూసిన మీరు ఈ స్థలాన్ని విడిచిపెట్టవద్దు, లేక వారు మమ్మల్ని ఓడించడాన్ని మీరు చూసిన మీరు ఆ స్థలాన్ని విడిచిపెట్టవద్దు మాకు సహాయం చేయవద్దు. **(సహీ-బుఖారీ, కితాబ్ అల్-మఘాజీ, బాబ్ ఘజ్వా ఉపద్, హదీస్ 4043)** ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ స్థలాన్ని వదిలి వెళ్లవద్దు.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పేర్కొన్నారని ఒక చరిత్రకారుడు వ్రాశాడు: "శత్రువుల అశ్వికదళాన్ని మా నుండి దూరంగా ఉంచండి, కాబట్టి వారు వెనుక నుండి మనపై దాడి చేయలేరు. మేము విజయమును సాధించినా కూడ మీరు మీ స్థానంలో ఉండండి. ఎందుకనగా వారు వెనుక నుండి మాపై దాడి చేయవచ్చును. మీరు మీ స్థానంలో స్థిరంగా ఉండండి మరియు అక్కడ నుండి బయలు దేరకండి. మరియు మేము వారిని ఓడించి, వారి సైన్యంలోకి చొచ్చుకుపోయామని మీరు చూసినప్పుడు కూడ మీరు మీ స్థలాన్ని విడిచిపెట్టవద్దు. మరియు మేము చంపబడుతున్నామని మీరు చూసినా కూడా మాకు సహాయం చేయడానికి రావద్దు, మమ్మల్ని రక్షించవద్దు. కాని మీరు బదులుగా వారిపై బాణాలు వేయండి, ఎందుకంటే బాణాల కారణంగా గుర్రాలు ముందుకు సాగవు. మీరు మీ స్థానంలో స్థిరంగా ఉన్నంత కాలం మేము విజేతలుగా ఉంటాం అనడంలో సందేహం లేదు. దీనిని అనుసరించి, హుజూర్ (స) ఇలా అన్నారు: "ఓ అల్లా! నేను నిన్ను వారికి సాక్షిగా ఉంచుతున్నాను. **(సుబులుల్-హుదా వ-రషద్, వాల్యూం. 4, దారుల్-కుతుబుల్-ఇల్మియా, పేజి. 190)**

ఈ సందర్భంగా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా అన్నారని మరొక చరిత్రకారుడు వ్రాశాడు: "మేము యుద్ధ సంపదను సేకరిస్తున్నట్లు మీరు చూసిన కూడ మీరు మాతో చేరకండి. అన్ని పరిస్థితుల్లోనూ మమ్మల్ని రక్షిస్తుండండి!" **(సిరత్ ఎన్‌సైక్లోపీడియా, వాల్యూం. 6, దార్ అల్-సలామ్, పేజి. 231)**

ఈ 50 మంది ఆర్చర్లను గూర్చి ప్రస్తావిస్తూ మరో చరిత్రకారుడు ఇలా వ్రాశాడు: "కినా లోయ అంచున ఉన్న జబల్ అల్-రూమా యుద్ధభూమిని మరియు స్థానాన్ని చూసే అవకాశం పొందిన వ్యక్తికి అద్భుతమైన సైనిక వ్యూహం గురించి తెలుస్తుంది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధం కోసం రచించిన ప్రణాళిక, సైన్యం యొక్క విభాగాలను నిర్వహించడంలో హుజూర్ (స) నైపుణ్యం మరియు యుద్ధం కోసం హుజూర్ (స) అసాధారణమైన సన్నద్ధత, విజయానికి అవసరమైన పరంగా తగిన ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. **(ముహమ్మద్ అహ్మద్ బష్మిల్, ఘజ్వా-ఎ-ఉహుద్, నఫీస్ అకాడమీ, కరాచీ, పేజీలు. 101-102)**

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధాల్లోని వ్యూహాత్మక నైపుణ్యాన్ని చర్చిస్తూ, మరొక చరిత్రకారుడు ఇలా వ్రాశాడు:

"ఈ యుద్ధ వ్యూహం చాలా అద్భుతమైనది మరియు లోతైనది, దీని ద్వారా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం యొక్క సైనిక నాయకత్వం యొక్క నిజమైన ప్రతిభను మేము గ్రహించాము (అంటే హుజూర్ (స) అసాధారణమైన సామర్థ్యాన్ని మేము గుర్తించాము) మరియు ఏ సైన్యాధిపతి అయినా, అతను ఎంత తెలివిగలవాడైనప్పటికీ, హుజూర్ (స) కంటే గొప్ప, శుద్ధి లేదా తెలివైన యుద్ధ వ్యూహం గల ఒకసైన్యాన్ని రూపొందించలేడని స్పష్టమవుతుంది. ఎందుకంటే వారు తన శత్రువులకు వ్యతిరేకంగా ఉహద్ రంగంలో నిలబడినా, సైనిక కోణంలో, వారు తన సైనికులను యుద్ధరంగంలో అత్యంత ప్రభావవంతమైన ప్రదేశంలో ఉంచారు.

మహా ప్రవక్త తన వెనుక మరియు కుడి పార్శ్వానికి రక్షణగా ఎత్తైన పర్వతాలను ఉపయోగించారు. ఎడమ పార్శ్వంలో, విల్లు వీరులతో, వారు ఒంటరి పర్వత మార్గాన్ని మూసివేసారు - అంటే ముస్లిం సైన్యం యొక్క వెనుక పార్శ్వాన్ని చేరుకోవడానికి శత్రువు వెళ్ళే ప్రాంతం - మరియు యుద్ధభూమి యొక్క ఎత్తైన వైపున విడిది చేసాడు, అలా అయితే, ఒకవేళ వారు ఓటమిని ఎదుర్కొన్నచో లేదా పారిపోవలసి వచ్చినచో వెంబడించేవారిచే బంధించబడడం కంటే, ముస్లిం సైన్యం సులభంగా సురక్షితమైన ప్రదేశానికి చేరుకోగలుగునట్లుగా వ్యూహాన్ని రచించారు. ఒకవేళ శత్రువులు నేరుగా ముస్లిం సైన్యంను చీల్చుకుని ముందుకు సాగి మధ్యలోకి చేరితే ముస్లిం సైన్యం యొక్క ప్రధాన భాగం యొక్క దాడితో అప్పుడు శత్రువు చాలా భారీ నష్టాలను చవిచూడవలసి వచ్చేది. ...... మరోవైపు, మహా ప్రవక్త శత్రువులను యుద్ధభూమిలో దిగువ మైదానంలో ఉండునట్లు ప్రణాళిక రచించారు. ముస్లిం సైన్యం మదీనా నుండి బయలుదేరి దాని ముందు ఉన్న మైదానంలో విడిది చేస్తుందని ఖురైష్‌లు భావించినప్పటికీ, మహా ప్రవక్త (స) ముస్లిం సైన్యాన్ని 180 డిగ్రీలు తిప్పి, శత్రువును పశ్చిమానికి వదిలి, వారి వెనుక సురక్షితమైన ప్రదేశంలో ఉంచారు. ముస్లిం సైన్యం ఉన్న ప్రదేశం ఇప్పుడు అద్భుతమైన స్థానం. ఉహుద్ మరియు ఐనైన్ పర్వతాల కారణంగా, వెనుక మరియు కుడి వైపులా సురక్షితంగా ఉన్నాయి. ఎడమ వైపున, జబల్ అల్ రుమా పైన, విల్లు వీరులు పర్వత మార్గాన్ని కాపలాగా ఉంచారు మరియు జబల్ అల్-రుమాను దాటి ఆగ్నేయానికి, కినా లోయ యొక్క ప్రధాన మూల ఉంది, అక్కడ నుండి శత్రువులు దాడి చేయడం అసాధ్యం. **(అల్లమా ముహమ్మద్ అజర్ ఫరీద్, ఘజ్వత్-ఓ-సరయా, ఫరిదియా ప్రింటింగ్ ప్రెస్, సాహివాల్, పేజీలు. 166-167)**

దీని గురించి, తన పుస్తకం, సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) లో హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ ఇలా వ్రాశారు:

"దేవునిపై విశ్వాసం ఉంచి, దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ముందుకు సాగి, ఉహద్ పర్వతం క్రింద ఉన్న ఒక మైదానంలో శిబిరాన్ని ఏర్పాటు చేశారు, ఆ విధంగా పర్వత శ్రేణి ముస్లింల వెనుకకు వెళ్ళిపోయింది మరియు మదీనా వారి ముందు నిలిచినట్లుగా ఉన్నారు. ఈ విధంగా, మహా ప్రవక్త (స) సైన్యం వెనుక భాగాన్ని సురక్షితంగా ఉంచగలిగారు. లోయలో ఒక పర్వత మార్గము వెనుకవైపు నుండి దాడి చేయువచ్చు. ఆ విధంగా, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం దాని నుండి సురక్షితంగా ఉంచడానికి రూపొందించిన పథకం ఏమిటంటే, వారు (స) అబ్దుల్లా బిన్ జుబైర్ రజి ఆధ్వర్యంలో తన సహచరుల నుండి యాభై మంది విల్లువీరులను ఈ ప్రదేశంలో ఉంచారు. మరియు ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ స్థలాన్ని విడిచిపెట్టకూడదని వారికి గట్టిగా ఆదేశించారు. మరియు వారు శత్రువులపై బాణాలను కురిపించడం కొనసాగించాలి అని ఆదేశించారు. మహా ప్రవక్త (స) ఈ పర్వత మార్గం యొక్క భద్రత గురించి చాలా శ్రద్ధ వహించారు. వారు (స) అబ్దుల్లా బిన్ జుబైర్ రజికు పదే పదే ఇలా చెప్పారు: "ఇక్కడ చూడండి, ఈ పర్వత మార్గాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఖాళీగా ఉంచకూడదు. మేము విజయం సాధించామని, శత్రువులు ఓడిపోయి పారిపోయారని మీరు చూసినా, ఈ స్థలాన్ని విడిచిపెట్టవద్దు మరియు ముస్లింలు ఓడిపోయారని, శత్రువులు మాపై విజయం సాధించారని మీరు చూసినా ఈ ప్రదేశం నుండి కదలకండి." "ఈ సూచన చాలా నొక్కిచెప్పబడింది, ఒక కథనంలో, ఈ క్రింది పదాలు ఉచ్చరించబడ్డాయి. '"రాబందులు మా అవశేషాలను పొడుస్తున్నట్లు మీరు చూసినప్పటికీ, మీరు రండి అనే ఆజ్ఞను పొందే వరకు ఈ స్థలం నుండి కదలకండి."' **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజీలు. 487-488)**

దీని గురించి హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా పేర్కొన్నారు: "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చివరకు ఉహద్ చేరుకున్నారు. అక్కడ వారు 50 మంది సైనికులను ఒక పర్వత కనుమను కాపాడటానికి నియమించారు మరియు ఈ పర్వత మార్గం చాలా ముఖ్యమైనదని, మనం ఓడిపోయినా, గెలిచినా, ఈ ప్రదేశం నుండి కదలకూడదని సైనికుల సేనాధిపతికి గట్టిగా సూచించారు. దీని తరువాత, వారు (స) శత్రువులను ఎదుర్కోవడానికి మిగిలిన 650 మంది సైనికులతో కవాతు చేసారు, అది ఇప్పుడు శత్రువు పరిమాణంలో ఐదవ వంతు ఉంది. **(దిబాచా తఫ్సీరుల్ ఖురాన్, అన్వర్-ఉల్-ఉలమ్, వాల్యూం. 20, పేజి. 249)**

పర్వత మార్గంలో విల్లువీరులను ఉంచిన తరువాత, మహా ప్రవక్త (స) సంతృప్తి చెందారు. ఆపై సైన్యం వరుసలను ఏర్పాటు చేయడం మరియు నాయకత్వ బాధ్యతలను కేటాయించడం ప్రారంభించారు. బాహ్యముగా చూసినచో అవిశ్వాసులతో పోలిస్తే ముస్లింల పరిస్థితి చాలా బలహీనంగా ఉంది. సంఖ్య పరంగా, వారు బలహీనంగా ఉన్నారు, నిబంధనల పరంగా, వారు బలహీనంగా ఉన్నారు, ఆయుధాలు మరియు కవచాల నాణ్యత పరంగా కూడా వారు బలహీనంగా ఉన్నారు. ఈ విషయంలో తీవ్ర అసమానత నెలకొంది. సంఖ్యాపరంగా, ఒక ముస్లిం కనీసం నలుగురు విగ్రహారాధకులను ఎదుర్కొవలసి వస్తుంది. మరోవైపు విగ్రహారాధకుల సైన్యపు అశ్విక దళం ఆయుధాలు మరియు కవచాల పరంగా చాలా ధృడముగా ఉన్నది. దీనికి భిన్నముగా ముస్లిం సైన్యంలోని యువకులలో ఎక్కువ మంది కవచం లేకుండా ఉన్నారు మరియు వారిలో కేవలం 100 మంది మాత్రమే ఆయుధాలు ధరించారు, అయితే మక్కా సైన్యం - అంటే అవిశ్వాసుల సైన్యం - 700 మంది సాయుధ సైనికులను కలిగి ఉంది. ఈ సంఖ్య మదీనా మొత్తం సైన్యంనకు సమానం. **(ముహమ్మద్ అహ్మద్ బష్మిల్, ఘజ్వా-ఎ-ఉహద్, నఫీస్ అకాడమీ, కరాచీ, పేజి 103)**

విగ్రహారాధకుల సైన్యం తమను తాము 10 వరుసలలో ఏర్పాటు చేసుకున్నారు, అయితే ముస్లిం సైన్యం కేవలం 2 వరుసలలోనే ఉన్నది. మరియు 50 మంది విల్లువీరులను పర్వత మార్గంలో నియమించారు. అయితే యుద్ధరంగంలో ముఖ్యమైన మరియు బలమైన భాగం ముస్లింల వద్ద ఉంది. **(అల్లమా ముహమ్మద్ అజర్ ఫరీద్, ఘజ్వత్-ఓ-సరయా, ఫరీదియా ప్రింటింగ్ ప్రెస్, సాహివాల్ పేజి 174)**

మహా ప్రవక్త (స) హజ్రత్ జుబైర్ బిన్ అవ్వమ్ రజిను ముస్లిం సైన్యం యొక్క కుడి వైపున మరియు హజ్రత్ ముంజిర్ బిన్ ఉమర్ ఘనవీ రజిను ఎడమ వైపుకు నియమించారు మరియు "విగ్రహారాధకుల జెండాను ఎవరు మోస్తున్నారు?" అని అడిగారు. "తల్హా బిన్ అబీ తల్హా" అని ఒకరు ప్రతిస్పందించారు, కాబట్టి మహా ప్రవక్త (స) ఇలా అన్నారు, "ప్రమాణం నెరవేర్చడానికి వారి కంటే మాకు ఎక్కువ హక్కు ఉంది" కాబట్టి హుజూర్ (స) హజ్రత్ అలీ రజి నుండి జెండాను తీసుకొని హజ్రత్ ముసాబ్ బిన్ ఉమైర్ రజికు ఇచ్చారు.

వారు రజి ఖురైష్‌ల జెండాను మోసిన అదే తెగకు చెందినవాడు, ఇది బను అబ్ద్ అల్-దర్ బిన్ ఖుసై తెగ. మహా ప్రవక్త ఖురైష్‌ల జెండాను మోసే తెగకు చెందిన వ్యక్తికి తన జెండాను ఇచ్చారని అర్థం. ఒక రచయిత వ్రాసాడు: "ఇస్లాంకు ముందు, జెండా మోసే బాధ్యత ఈ తెగ చేతిలో ఉందని, అంటే బను అబ్ద్ అద్-దార్ తెగ అని, మరియు ప్రమాణాన్ని నెరవేర్చడం అంటే జాతీయ ప్రమాణాన్ని నెరవేర్చడం అని కూడా ఎవరో రాశారు. దీనికి సంబంధించి, మహా ప్రవక్త (స) ఇలా అన్నారు, 'మేము ప్రమాణాన్ని నెరవేర్చేవాళ్ళం.' మరియు ఈ రోజు, ముస్లిం సైన్యం పిలుపు లేదా నినాదం 'అమిత్! అమిత్!". **(సుబుల్ అల్-హుదా వా అల్-రషద్, వాల్యూం. 4, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్రూత్ పేజీలు. 190 -191) ( షారఅ-జుర్కానీ, వాల్యూం. 2, పేజి. 398, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్రూత్)**


తీవ్రమైన వినయంతో, భక్తి శ్రద్ధలతో మహా ప్రవక్త (స) విజయం కోసం అల్లాహ్ సన్నిధిలో ప్రార్థిస్తూనే ఉన్నారు. ముస్లిం సైన్యంలో, కుడి మరియు ఎడమ వైపులా మదీనాకు చెందిన అన్సార్‌లు ఉన్నారు. మహా ప్రవక్త (స) మరియు ముహాజిరిన్‌లు సైన్యం మధ్యలో ఉన్నారు, ఇక్కడే శత్రువులు యుద్ధ సమయంలో దాడులను కేంద్రీకరిస్తారు. మహా ప్రవక్త (స) మొదటి వరుస వెనుక, రెండవ వరుస మధ్యలో నిలబడి ఉన్నారు. మహా ప్రవక్త (స) తన ఆదేశం వచ్చే వరకు ఎవరూ ముందుకు సాగకూడదని సహచరులకు ఆజ్ఞాపించారు. **(అల్లమా ముహమ్మద్ అజర్ ఫరీద్, ఘజ్వత్-ఓ-సరయా, ఫరీదియా ప్రింటింగ్ ప్రెస్, సాహివాల్, పేజి 174)**

సహీముస్లింలో హజ్రత్ అనస్ రజి గారి ఒక ఉల్లేఖనం గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ రోజున, ఈ క్రింది దుఆను చదివినారు. అల్లాహుమ్మా ఇన్నక అన్ తషాఅ లా తుఅబద్ ఫిల్ అర్జి అంటే, "ఓ అల్లాహ్, నీవు కోరుకుంటే, భూమిపై ఎవరూ నిన్ను ఆరాధించరు." **(సహీహ్ ముస్లిం, కితాబ్ అల్-జిహాదీ వా ఎస్-సియార్, బాబ్ ఇస్తిజాబి డి-దుఆ, హదీస్ 1743)**

మరో మాటలో చెప్పాలంటే, దేవుని సహాయం రాకపోతే, ఇదే ఫలితం వెలువడుతుందని అర్థం. కొన్ని కథనాల ప్రకారం, ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధంలో ఈ దుఆ చేసారు మరియు దానికి సంబంధించి కూడా ప్రస్తావించబడింది. మహా ప్రవక్త (స)ఈ రెండు సందర్భాలలో ఒకే దుఆ చేసే అవకాశం ఉందని సహీహ్ ముస్లిం యొక్క వ్యాఖ్యానంలో వ్రాయబడింది. అల్లాహ్ కు బాగా తెలుసు. **( అల్-మిన్హాజ్ షహర్ సాహిహ్ ముస్లిం, కితాబ్ అల్-జిహాద్ వా ఎస్-సియార్, బాబ్ ఇస్తిజాబి డి-దు'ఐ బి ఎన్-నస్ర్ దార్ ఇబ్న్ హజ్మ్, బెహ్రూత్ 2002, పేజి 1341)**

హజ్రత్ సాద్ బిన్ అబీ వకాస్ రజి ఇలా ఉల్లేఖించారు. అబ్దుల్లా బిన్ జహాష్ తనతో ఇలా అన్నాడు, "నాతో రండి. మనం కలిసి అల్లాను ప్రార్థిద్దాం." దీనిని అనుసరించి, వారిద్దరూ ఒకచోటుకు వెళ్ళిపోయారు. అక్కడ హజ్రత్ సఅద్ రజి ఇలా వేడుకున్నాడు, "ఓ నా ప్రభూ! రేపు మన శత్రువును ఎదుర్కొన్నప్పుడు, బలమైన, ఉగ్రమైన యోధుని సవాలు చేసే అవకాశాన్ని నాకు ఇవ్వండి. నీ సంతోషం కోసం నేను అతనితో పోరాడాలనుకుంటున్నాను. అతను తిరిగి పోరాడతాడు, మరియు నేను అతనిని అధిగమించి అతని వస్తువులను స్వాధీనం చేసుకునేలా అతనిపై నాకు విజయం ప్రసాదించమని నేను ప్రార్థిస్తున్నాను.

అప్పుడు, అబ్దుల్లా బిన్ జహష్ నిలబడి, "ఓ నా అల్లాహ్, రేపు, నేను అసాధారణమైన బలమైన యోధుడిని ఎదుర్కో వాలనుకుంటున్నాను. నీ సంతోషం






కోసం నేను అతనితో పోరాడాలనుకుంటున్నాను. అతను తిరిగి పోరాడి, నన్ను పట్టుకుని, నా చెవులు మరియు ముక్కు కోసేవాడు. అప్పుడు, రేపు నేను నిన్ను కలిసినప్పుడు, 'ఓ నా సేవకుడా! నీ చెవులు మరియు ముక్కు ఎందుకు కత్తిరించ బడ్డాయి?' అని నీవు నన్ను అడిగినచో అందుకు నేను ఇలా స్పందిస్తాను, 'ఓ అల్లాహ్, ఇది నీ మరియు నీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రీతిలో నాకు ఇలా జరిగింది. అప్పుడు, దేవుడు ప్రతిస్పందించి, నీవు నిజం మాట్లాడావని చెబుతాడు.'" హజ్రత్ సాద్ బిన్ అబీ వకాస్ రజి ఇలా అన్నాడు, "ఓ నా కుమారుడా! అబ్దుల్లా బిన్ జహ్ష్ ప్రార్థన నా కంటే గొప్పది. అదే రోజు సాయంత్రం, అబ్దుల్లా బిన్ జహ్ష్ చెవులు మరియు ముక్కు ఒక దారంతో వేలాడదీయడం నేను చూశాను. **(ముస్తద్రక్ అలా అల్-సహీహైన్, కితాబ్ అల్-జిహాద్, హదీస్ 2409, వాల్యూం. 3, మక్తబా నిజార్ ముస్తఫా, రియాద్, 2000, పేజి 907 )** మరో మాటలో చెప్పాలంటే, శత్రువు అతని శరీరాన్ని ముక్కలు చేశాడు.

అబ్దుల్లా బిన్ అమర్ బిన్ హరమ్ రజి ఇలా వివరించాడు, "ఉహద్ యుద్ధానికి ఒకరోజు ముందు, నేను ముబష్షిర్ బిన్ అబ్దుల్ ముంజిర్‌ను నా కలలో చూశాను." వారు ఇద్దరు చేసిన దుఆలు స్వీకరించబడ్డాయి. ఒకరు తన శత్రువుపై విజయం సాధించారు, మరొకరు ధైర్యంగా పోరాడి చివరికి వీరమరణం పొందారు. ఈ ఇద్దరు వ్యక్తులు చేసిన ప్రార్థనల వృత్తాంతం ఇది.

అబ్దుల్లా బిన్ అమర్ బిన్ హరమ్ రజి ఇలా వివరించాడు, "ఉహుద్ యుద్ధానికి ఒక రోజు ముందు, నేను ముబష్షిర్ బిన్ అబ్దుల్ ముంజిర్‌ను నా కలలో చూశాను (అతను బదర్ యుద్ధంలో వీరమరణం పొందాడు). అతను నాతో అన్నాడు, 'కొద్ది రోజుల్లో నువ్వు కూడా నాతో చేరతావు.' నేను అడిగాను, 'నువ్వు ఎక్కడ ఉన్నావు?' అతను, 'స్వర్గంలో ఉన్నాను. నేను ఎక్కడికి వెళ్ళాలి అనిపించినా అక్కడి వెళ్ళుతాను అనగా స్వర్గంలో. 'మీరు బద్ర్ రోజున అమరవీరులు కాలేదా?' అని నేను అడిగాను, అందుకు ఆయన ఇలా సమాధానమిచ్చారు, 'అవును, అయితే, నేను మరోసారి బ్రతికించబడ్డాను. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ బిన్ హరమ్ రజిఈ కలను గూర్చి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిపారు. అందుకు హుజూర్ (స) ఇలా అన్నారు. "ఓ అబూ జాబిర్, ఇది మీ బలిదానం గురించి సంతోషకరమైన వార్త." **(ముస్తద్రక్ అలా అల్-సహిహైన్, కితాబ్ మ'రిఫాతి -సహాబా, హదీత్ 4979, వాల్యూం. 3, దార్ అల్-ఫికర్ బెహ్రూత్ 2002, పేజి. 413) ( సుబుల్ అల్-హుదా వా అల్-రషద్, సంపుటి. 4, దార్ అల్- కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్రూత్ పేజి 75)**

ఈ విధంగా, కథనం ప్రకారం, హజ్రత్ జబిర్రా తన తండ్రి ఉహుద్ యుద్ధంలో అమరుడయ్యాడని నివేదించాడు. **(అబు నయీమ్, మారిఫా అల్-సహాబా, వాల్యూం. 3, కథనం 4356, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బీరూట్, పేజి. 194)**

దీని గురించిన మరిన్ని వివరాల ప్రకారం, అన్యారాధులు సబకా అనే ప్రదేశంలో తమ వరుసలను ఏర్పరచుకుని, యుద్ధానికి విస్తృతంగా సన్నాహాలు చేసుకున్నారు. వారు 3,000 మంది ఉన్నారు, వారి ముందు 200 గుర్రాలు నడిపించబడ్డాయి. ఖలీద్ బిన్ వాలిద్ వారి గుర్రాల కుడి పార్శ్వంలో నియమించబడ్డారు మరియు ఇక్రిమా బిన్ అబూ జహ్ల్ ఎడమ వైపున నియమించబడ్డారు. పదాతిదళం సఫ్వాన్ బిన్ ఉమయ్యా లేదా ఇతరుల ప్రకారం, 'అమ్ర్ బిన్' ఆస్ ఆధ్వర్యంలో ఉంది. ఆర్చర్లు అబ్దుల్లా బిన్ అబీ రబియా ఆధ్వర్యంలో ఉండేవారు. ఈ వ్యక్తులందరూ తరువాత ఇస్లాం స్వీకరించారు. వారి జెండా అబ్ద్ అల్-దార్ ప్రజల నుండి వచ్చిన తల్హా బిన్ అబూ తల్హాకు అప్పగించబడింది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిన జెండా ఇదే దీనికి సంబంధించిన కొన్ని వివరాలను కూడా ప్రస్తావించారు. ఏది ఏమైనప్పటికీ, తల్హా బిన్ అబూ తల్హా జెండా ను పట్టుకున్నాడు, ఇతను బను అబ్ద్ అల్-దార్ నుండి వచ్చాడు. బను అబ్ద్ అల్-దార్ యొక్క జెండా మోసేవారిని ప్రేరేపించేటప్పుడు, అబూ సుఫ్యాన్ ఇలా అన్నాడు, "ఓ బను అబ్ద్ అల్-దార్ ప్రజలారా! బదర్ రోజున కూడా మీరు మా జెండాను మోశారు. మేము ఎదుర్కొన్న ఓటమికి మీరే సాక్షి. యుద్ధం యొక్క ఫలితాన్ని సైన్యం యొక్క జెండా నాయకులే నిర్ణయిస్తారు. జెండా మోసేవారు బలంగా ఉంటే, మిగిలిన ప్రజలు దృఢంగా ఉంటారు. పతాకధారులు వెనుదిరిగినప్పుడు, మిగిలిన ప్రజలు కూడా అలానే పారిపోతారు. (జెండా మోసేవారు యుద్ధరంగం నుండి పారిపోతే, ఇతరులు కూడా భయపడి పారిపోతారు). కాబట్టి, మీరు మా జెండాను మోయండి మరియు దానిని కాపాడుకోండి, లేదా మా మార్గం నుండి పక్కకు తప్పుకోండి. మీకు ప్రాతినిధ్యం వహించడానికి మేము సరిపోతాము. వారి ఆగ్రహాన్ని రెచ్చగొట్టే ప్రయత్నంలో ఇలా అన్నారు. వారు ప్రతిస్పందిస్తూ, "మేము మా జెండాను మీకు అప్పగించాలా? యుద్ధం జరిగినప్పుడు - మేము ఏమి చేయగలమో త్వరలో మీరు తెలుసుకుంటారు. **(సుబులుల్-హుదా వ ర్రషద్, వాల్యూం. 4, దారుల్-కుతుబుల్-ఇల్మియా, పేజి. 191)**

సైన్యం వెనుక భాగంలో ఖురైష్ మహిళల గుడారాలు ఉన్నాయి, వారు తమ యోధులను ప్రేరేపించడానికి మరియు ఉద్రేకం కలిగించడానికి మరియు వారి గత అవమానానికి విముక్తిని కోరడానికి బదర్‌లో కోల్పోయిన వారి పేర్లను నిరంతరం డప్పులు కొడుతూ, వారి పేర్లను గుర్తు చేసేవారు. **(దైరా మఆరిఫ్ సిరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్(స), వాల్యూం. 6, పేజి. 470)**

హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి దీనిని సీరత్ ఖాతమున్నబియ్యీన్ లో ఈ విధముగా వివరించారు: "తన వెనుక భాగాన్ని పూర్తిగా బలపరిచిన తరువాత, మహా ప్రవక్త (స) ముస్లిం సైన్యాన్ని యుద్ధంలో ఏర్పాటు చేయడం ప్రారంభించారు మరియు సైన్యంలోని వివిధ విభాగాలకు ప్రత్యేక సేనాధిపతులను నియమించాడు. ఈ సందర్భంగా ఖురైషుల సైన్యం జెండా తల్హా చేతిలో ఉందన్న వార్త ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లంకు అందింది. తల్హా ఆ రాజవంశానికి చెందినవాడు, ఖురైష్‌ల ప్రధాన పూర్వీకుడైన ఖుసేయ్ బిన్ కిలాబ్ పరిపాలనలో, యుద్ధాల సమయంలో ఖురైష్‌లకు ప్రాతినిధ్యం వహించే హక్కును కలిగి ఉన్నాడు. దీని గురించి తెలుసుకున్న తరువాత, మహా ప్రవక్త (స) ఇలా అన్నారు, 'మేము జాతీయ విధేయతను ప్రదర్శించడానికి మరింత అర్హులు,' ఆపై, మహా ప్రవక్త (స) హజ్రత్ అలీ రజి నుండి ముహాజిరిన్ జెండాను తీసుకొని ముసాబ్ బిన్ ఉమైర్ రజికు అప్పగించారు. తల్హాకు చెందిన అదే రాజవంశానికి చెందిన సభ్యుడు. ప్రత్యర్థి వైపు, ఖురైష్ సైన్యం కూడా యుద్ధ శ్రేణిలో సమం చేసింది. అబూ సుఫ్యాన్ సైన్యానికి కమాండర్-ఇన్-చీఫ్. ఖలీద్ బిన్ వాలిద్ కుడి వింగ్ యొక్క కమాండర్ మరియు ఇక్రమహ్ బిన్ అబూ జహ్లా ఎడమ పార్శ్వానికి నాయకత్వం వహించాడు. ఆర్చర్లకు 'అబ్దుల్లా బిన్ రబియా' నాయకత్వం వహించారు. స్త్రీలు సైన్యం వెనుక ఉన్నారు, మరియు వారి డప్పులు కొడుతూ, తమ పురుషులలో యుద్ధ స్ఫూర్తిని రేకెత్తించడానికి ద్విపదలు పాడారు. **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 488)**

రెండు సైన్యాలు వరుసలు ఏర్పాటు చేస్తున్నప్పుడు, అబూ సుఫ్యాన్, అన్సారీ ముస్లింలను ఉద్దేశించి బిగ్గరగా ఇలా ప్రకటించాడు, "ఓ ఔస్ మరియు ఖజ్రాజ్ ప్రజలారా! మా బంధువులు మరియు మాకు మధ్య రావద్దు. మేము మీ గురించి అస్సలు పట్టించుకోము. " దీనికి ప్రతిస్పందనగా, అన్సార్‌లు అబూ సుఫ్యాన్‌ను దూషించారు మరియు అతనిని శపించారు. **(సిరతుల్-హలబియా, వాల్యూం. 2, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్రూత్ పేజి. 303)**

ఇక్కడే యుద్ధం ప్రారంభమవుతుంది. యుద్ధాన్ని ప్రారంభించిన వ్యక్తి అబూ అమీర్ ఫాసిక్. అజ్ఞాన యుగంలో ఇస్లాం ఆవిర్భావానికి ముందు అతన్ని రాహిబ్ అని పిలిచేవారు. మహా ప్రవక్త (స) అతనికి ఫాసిక్ అని పేరు పెట్టారు. అతను గతంలో మదీనా నుండి మక్కాకు పారిపోయాడు మరియు అతను తన ప్రజలతో తిరిగి కలిసినప్పుడు, వారు తనను అనుసరిస్తారని ఖురైష్‌లకు చెప్పాడు. అతను తిరిగి వచ్చి తనను తాను తెలియజేసినప్పుడు, అన్సార్‌లు ముస్లింలను విడిచిపెట్టి తనతో చేరతారనే భావనలో ఉన్నాడు. అయినప్పటికీ, అతను తన ప్రజల నుండి 50 మందితో వచ్చాడు. మక్కా నుండి అతనితో పాటు 15 మంది వ్యక్తులు వచ్చారని, మిగిలిన వారు వివిధ తెగల నుండి లేదా మక్కా బానిసల నుండి సేకరించారని చెప్పబడింది. అతను (అబూ అమీర్ ఫాసిక్ ) పిలిచి, "ఓ ఔస్ ప్రజలారా! అది నేను, అబూ అమీర్‌ను అని అన్నాడు. అందుకు అన్సార్ బదులిచ్చారు, "ఓ ఫాసిక్! అల్లాహ్ మీ కళ్ళను అన్ని ఆనందాల నుండి దూరం చేస్తాడు. " అతను అన్సార్ల నుండి ఈ ప్రతిస్పందనను విన్నప్పుడు, "నేను నిష్క్రమించిన తరువాత నా ప్రజలు బాధలకు గురయ్యారు" అని వ్యాఖ్యానించాడు. ఆ తరువాత, అతను ఆవేశంగా పోరాడటం మరియు రాళ్ళు విసరడం ప్రారంభించాడు.

**(ఇబ్న్ హిషామ్, సిరతున్నభి దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్రూత్, పేజి 525) (సుబులల్-హుదా వా అల్-రషద్, వాల్యూం. 4, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్రూత్ పేజి. 191)**

అబూ అమీర్ కుమారుడు హజ్రత్ హంజాలాహ్ రజి ఈ యుద్ధంలో ముస్లింల తరపున పాల్గొన్నాడు. అతను ఇస్లాంను అంగీకరించాడు మరియు తన తండ్రిని స్వయంగా చంపడానికి మహా ప్రవక్త (స) నుండి అనుమతి కోరాడు, అయినప్పటికీ, మహా ప్రవక్త (స) అతనిని అలా చేయకుండా నిరోధించారు. **(సిరతుల్ హలబియా, వాల్యూం. 2, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్రూత్ పేజి. 327)**

ఇవి యుద్ధ సమయాలు, అయినప్పటికీ, మహా ప్రవక్త (స) ప్రశాంతత మరియు సామరస్యత ఉందని నిర్ధారిస్తూ, "వద్దు, అలా చేయవద్దు. ఇంకెవరో చంపేస్తారు." అని అన్నారు. అబూ అమీర్ తర్వాత, ఒంటెపై స్వారీ చేస్తున్న ఖురైష్‌లకు చెందిన మరొక వ్యక్తి యుద్ధరంగంలోకి ప్రవేశించి ద్వంద్వ పోరాటం కోరాడు. ఎవరూ అతనిని పట్టించుకోలేదు కానీ ముస్లింలను మూడుసార్లు పిలిచిన తర్వాత, హజ్రత్ జుబైర్ రజి అతని వైపు ముందుకు సాగాడు. అతను వేగంగా పైకి దూకి, అతని మెడను పట్టుకున్నాడు మరియు ఇద్దరూ ఒంటెపై కుస్తీ పట్టడం ప్రారంభించారు. మహా ప్రవక్త (స) ఇలా అన్నారు, "ఇద్దరిలో ఎవరు ముందుగా నేలను తాకినా చంపబడతారు." అదే సమయంలో, విగ్రహారాధకుడు తన ఒంటె నుండి కింద పడిపోయాడు, దానిపై హజ్రత్ జుబైర్ రజి అతనిపై దాడి చేసి వెంటనే చంపాడు. మహా ప్రవక్త (స) హజ్రత్ జుబైర్ రజిను ప్రశంసిస్తూ, "ప్రతి ప్రవక్తకు ఒక శిష్యుడు ఉంటాడు మరియు నా శిష్యుడు జుబైర్" అని అన్నారు. పవిత్ర ప్రవక్త ఇలా కొనసాగించారు, "ఈ అవిశ్వాసితో పోరాడటానికి జుబైర్ ముందుకు రాకపోతే, నేనే బయలుదేరి ఉండేవాడిని." **(సిరతుల్-హలబియా, వాల్యూం. 2, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్రూత్ పేజి. 303)**

ప్రజల మధ్య యుద్ధం ప్రారంభమైనప్పుడు మరియు వారు ఒకరికొకరు దగ్గరయ్యారు. హింద్ బిన్త్ ఉత్బా స్త్రీల పక్షాన నిలబడి హింద్ క్రింది ద్విపదలను పఠించడంతో మహిళలు డప్పు కొట్టడం ప్రారంభించారు, "చూడండి, ఓ బాను అబ్ద్ అల్-దార్! ఓ మీ వీపులను గమనిస్తున్నవాడా, ముందుకు వెళ్లి నీ అద్భుతమైన కత్తిసాము ప్రదర్శించు. మేము గౌరవప్రదమైన వ్యక్తుల కుమార్తెలము (ఇవి ఆమె పాడుతున్న ద్విపదలు). మేము మృదువైన తివాచీలపై నడుస్తాము, మేము మా మెడలో ముత్యాలు ధరిస్తాము మరియు మా జుట్టు కస్తూరితో నిండి ఉంటుంది. మీరు ముందుకు సాగితే, మేము మిమ్మల్ని ఆలింగనం చేసుకుంటాము, కానీ మీరు వెనుదిరిగితే, మేము మీతో కలత చెందుతాము మరియు మీ నుండి దూరంగా ఉన్నందుకు మేము పశ్చాత్తాప పడము. ఆమె వారి భావోద్వేగాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసింది. మహా ప్రవక్త (స) ఈ ద్విపదలను విన్నప్పుడు, ఇలా అన్నారు: **అల్లాహుమ్మా బిక అజూలు వ బిక అసూలు వ ఫీక ఉఖాతిలు హసబియల్లాహు వ నిఇమల్ వకీల్** "ఓ అల్లా, నేను నీతో తిరుగుతున్నాను, నీతో దాడి చేస్తాను మరియు నీ కోసమే నేను పోరాడుతున్నాను. అల్లాహ్ నాకు సరిపోతాడు. మరియు ఆయనే ఉత్తమ రక్షకుడు. **(సుబుల్-హుదా**

**వర్రషద్, వాల్యూం. 4, దారుల్-కుతుబుల్-ఇల్మియా, బెహ్రూత్ పేజీలు. 191-192)**

వారు అనగా, అవిశ్వాసులుప్రాపంచిక మార్గాలను ఉపయోగిస్తున్నారు, అయితే మహా ప్రవక్త (స) తన మార్గం పూర్తిగా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ద్వారానే అని చెప్పారు.

ఏది ఏమైనప్పటికీ, రెండు సైన్యాల మధ్య యుద్ధం అధికారికంగా ప్రారంభమైంది. ఆ రోజున జనం భీకరంగా పోరుబాట పట్టారు. అబూ దుజానా అన్సారీ రజి, తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి, హంజా బిన్ అబ్దుల్ ముత్తాలిబ్ రజి, అలీ బిన్ అబూ తాలిబ్ రజి, అనస్ బిన్ నజర్ రజి మరియు సాద్ బిన్ రబీఅ రజి వంటి వారు యుద్ధంలో గొప్ప శౌర్యాన్ని ప్రదర్శించారు. సర్వశక్తిమంతుడైన అల్లా ముస్లింలకు తన సహాయాన్ని ప్రసాదించాడు, అతని వాగ్దానాన్ని నెరవేర్చాడు మరియు ముస్లింలు చాలా మంది అవిశ్వాసులను తమ ఖడ్గాలతో చంపారు, వారు తమ సైన్యాన్ని చెదరగొట్టారు. అవిశ్వాస సైన్యంలోని గుర్రపు స్వారీలు ముస్లింలపై మూడుసార్లు దాడులు చేశారు, కానీ ప్రతిసారీ వారు ముస్లింల బాణాలతో వెనక్కి తరిమికొట్టబడ్డారు. ఆ రోజు, హజ్రత్ ఉమర్ రజి తన సోదరుడు జైద్‌తో, "ఓ నా సోదరా, నా కవచం ధరించండి" అని అన్నాడు. జైద్ అన్నాడు, ''మీలాగే నేను కూడా అమరుడను అవ్వాలని కోరుకుంటున్నాను." అందుకే, అన్నదమ్ములిద్దరూ బలిదానం చేయాలనే మక్కువతో ఎలాంటి కవచం లేకుండా యుద్ధానికి దిగారు. ఆ రోజు, పోరాటం తీవ్ర స్థాయికి చేరుకున్నప్పుడు, మహా ప్రవక్త (స) అన్సార్ల జెండా కింద కూర్చుని, జెండాను తీసుకొని ముందుకు వెళ్ళమని అలీ రజికు సందేశం పంపారు. దీని తరువాత, హజ్రత్ అలీ రజి ముందుకు వచ్చి, "నేను అబూ అల్-ఖుసామ్" అని చెప్పాడు. దీని తరువాత, తల్హా బిన్ అబూ తల్హా అవిశ్వాసుల శ్రేణుల నుండి ముందుకు వచ్చాడు మరియు అతను అవిశ్వాసుల జెండాను పట్టుకున్నాడు. ఎందుకంటే, యుద్ధాలలో, జెండాను మోసే బాధ్యత బాను అబ్ద్ అల్-దార్ కుటుంబానికి కేటాయించబడిన గౌరవం, ఎందుకంటే జెండాను బాను అబ్ద్ అల్-దార్ తయారు చేశాడు. తల్హా బిన్ అబూ తల్హా పోరాటం కోసం చూస్తున్నాడు, "నాకు వ్యతిరేకంగా ఎవరు నిలబడతారు?" అతను అనేక సార్లు ముస్లింలను పిలిచాడు అయినప్పటికీ, అతని వైపు ఎవరూ ముందుకు రాలేదు. చివరికి, తల్హా పిలిచి ఇలా అన్నాడు, "ఓ ముహమ్మద్ (స) సహచరులారా, మీ చనిపోయినవారు (అంటే అమరవీరులు) స్వర్గానికి వెళతారని మీరు అనుకుంటున్నారు, మా చనిపోయినవారు నరకానికి వెళతారు." మరొక కథనం ప్రకారం, అతను ఇలా అన్నాడు, "ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సహచరులారా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మీ ఖడ్గాలతో త్వరగా మమ్మల్ని లొంగదీసుకుని, ఆపై మమ్మల్ని నరకంలోకి నెట్టివేస్తాడు మరియు మా ఖడ్గాలతో మిమ్మల్ని చంపిన తర్వాత, అతను మిమ్మల్ని వేగంగా స్వర్గంలోకి ప్రవేశపెడతాడని మీరు అనుకుంటున్నారు. కాబట్టి, మీలో ఎవరు తమ ఖడ్గాని ఉపయోగించి నన్ను త్వరగా నరకానికి పంపుతారా? లేదా నా ఖడ్గంతో త్వరగా స్వర్గంలోకి ప్రవేశిస్తారా? " వారిని రెచ్చగొట్టే ప్రయత్నం చేశాడు. అతను ఇలా చెప్పడం ప్రారంభించాడు, "లాత్ మరియు ఉజ్జా ప్రమాణం!, మీరు అబద్ధాలకోరులు. మీ ఈ నమ్మకాన్ని మీరు నిజంగా గట్టిగా పట్టుకుని ఉంటే, ఈ సమయంలో నన్ను ఎదుర్కోవడానికి మీలో ఎవరో ఒకరు తప్పకుండా వచ్చేవారు. ఇది విన్న హజ్రత్ అలీ రజి అతనిని ఎదుర్కోవడానికి అతని ముందు వెళ్ళాడు. ఇద్దరూ తమ కత్తులతో పోరాడడం ప్రారంభించారు మరియు హజ్రత్ అలీ రజి అతన్ని చంపాడు. ఒక కథనం ప్రకారం, ఇద్దరూ రెండు సైన్యాల మధ్య నిలబడి ఒకరితో ఒకరు పోరాడారు. హజ్రత్ అలీ రజి వెంటనే అతనిపైకి దూసుకెళ్ళి, అతనిని అధిగమించి, అతని కాలును కత్తిరించి నేలపైకి తీసుకెళ్ళాడు. అతని తల్హా శరీరం యొక్క గుప్త ప్రాంతాలు కూడా బహిర్గతమయ్యాయి మరియు తల్హా ఇలా అన్నాడు, "ఓ నా సోదరా, నేను దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను, దయ చూపమని వేడుకుంటున్నాను." ఇది విన్న హజ్రత్ అలీ రజి తిరిగి వచ్చి అతనిపై దాడి చేయలేదు. దీనిపై, కొందరు సహచరులు హజ్రత్ అలీ రజిను ఎందుకు చంపలేదని అడిగారు. హజ్రత్ అలీ రజి ఇలా అన్నాడు, "అతని దిగువ వస్త్రం తెరుచుకుంది, మరియు అతను నాకు ఎదురుగా ఉన్నాడు మరియు నేను అతనిని కరుణించాను మరియు సర్వశక్తిమంతుడైన అల్లా అతనిని నాశనం చేశాడని నాకు తెలుసు."

మరొక కథనం ప్రకారం, మహా ప్రవక్త (స) హజ్రత్ అలీ రజిను "మీరు అతనిని ఎందుకు విడిచిపెట్టారు?" అని అడిగారు. హజ్రత్ అలీ రజి ఇలా అన్నాడు, "అతను దేవుణ్ణి పిలిచాడు మరియు దయ కోసం నన్ను వేడుకున్నాడు." మహా ప్రవక్త (స) అతనిని చంపాలని చెప్పారు మరియు హజ్రత్ అలీ రజి అతన్ని చంపాడు.

అవిశ్వాసుల జెండాను మోసే వ్యక్తిని చంపబడడం మహా ప్రవక్త (స) యొక్క కల నెరవేర్పుగా మారింది, అందులో హుజూర్ (స) పొట్టేలుపై స్వారీ చేస్తున్నాడు. మహా ప్రవక్త (స) చాలా సంతోషించారు మరియు పెద్ద స్వరంతో దేవుని గొప్పతనాన్ని కీర్తించారు, దానిపై ముస్లింలు కూడా అలాగే చేసారు, ఆపై వారు అవిశ్వాసులపై ఇంకా తీవ్రమైన దాడిని ప్రారంభించారు, వారి వరుసలు పూర్తిగా చెల్లాచెదురుగా మారాయి.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు సమూహాలుగా విడిపోయి శత్రువులను తరిమికొట్టుతూ తమ ఖడ్గాలతో వారిని చంపడం ప్రారంభించారు. తల్హా చంపబడిన తర్వాత, అవిశ్వాసుల జెండాను అతని సోదరుడు అబూ షైబా ఉత్మాన్ బిన్ అబూ తల్హా చేపట్టారు. అప్పుడు, హజ్రత్ హంజాహ్ రజి అతనిపై దాడి చేసి అతని భుజం నుండి అతని చేతిని వేరు చేశాడు మరియు అతని కత్తి అతని ప్రక్కటెముకను కత్తిరించింది. అతనిని చంపిన తర్వాత, హజ్రత్ హమ్జాహ్ రజి తిరిగి వచ్చాడు, "నేను యాత్రికుల కోసం నీటి తొట్టిగా పిలువబడే కొడుకుని (అంటే, అబ్ద్ అల్-ముత్తాలిబ్)." దీని తరువాత, అవిశ్వాసుల జెండాను ఉత్మాన్ మరియు తల్హా సోదరుడు తీసుకున్నారు, అతని పేరు అబూ సయీద్ బిన్ అబూ తల్హా. దీని మీద, హజ్రత్ సాద్ బిన్ అబీ వకాస్ రజి ఒక బాణం ప్రయోగించాడు, అది అతని ఛాతీకి తాకింది మరియు అతను కూడా చంపబడ్డాడు. అప్పుడు, హజ్రత్ అలీ రజి చేత చంపబడిన తల్హా బిన్ అబూ తల్హా కుమారుడు ముసాఫిహ్ జెండాను తీసుకున్నారు. దీని మీద, హజ్రత్ అసిమ్ బిన్ థాబిత రజి ఒక బాణం ప్రయోగించాడు మరియు అందువలన అతను కూడా చంపబడ్డాడు. అప్పుడు, ముసాఫిహ్ సోదరుడు హర్త్ బిన్ తల్హా జెండాను తీసుకున్నాడు మరియు హజ్రత్ అసిమా రజి మరొక బాణం ప్రయోగించాడు, తద్వారా అతనిని కూడా చంపాడు.

తల్హా యొక్క ఇద్దరు పిల్లలైన ముసాఫిహ్ మరియు హార్త్ తల్లి కూడా అవిశ్వాస సైన్యంతో ఉన్నారు. ఆమె పేరు సలాఫా . హజ్రత్ అసిమా రజి బాణం తాకినప్పుడు, గాయపడిన కొడుకు తన తల్లి వద్దకు తిరిగి వచ్చి తన తలను ఆమె ఒడిలో ఉంచుకుంటాడు. సలాఫా, "నిన్ను ఎవరు గాయపరిచారు?" కొడుకు ఇలా జవాబిచ్చాడు, "నేను వ్యక్తి స్వరం విన్నాను మరియు నన్ను బాణంతో కొట్టిన తర్వాత, అతను ఇలా అన్నాడు, 'అతన్ని జాగ్రత్తగా చూసుకోండి. నేను అబూ అఫ్లా కుమారుడిని." అందుకే, అతని తల్లి, "అసిమ్ బిన్ సాబిత్ తల పట్టుకుంటే, ద్రాక్షారసం నింపి తాగుతాను" అని ప్రమాణం చేసింది. "ఎవరు అసిమ్ బిన్ సాబిత్ తలను కోసి నా వద్దకు తీసుకువస్తారో, ఆ వ్యక్తికి నేను వంద ఒంటెలను బహుమతిగా ఇస్తాను" అని ఆమె ప్రకటించింది. అయితే, హజ్రత్ అసిమా రజి ఉహుద్ యుద్ధంలో వీరమరణం పొందలేదు. నిజానికి అతను రజీ యాత్రలో మరణించాడు. అందువల్ల, ఇద్దరు సోదరులు చంపబడిన తరువాత, వారి మూడవ సోదరుడు కిలాబ్ బిన్ తల్హా జెండాను తీసుకున్నాడు మరియు అతను హజ్రత్ జుబైర్ రజి చేత చంపబడ్డాడు. ఒక కథనం ప్రకారం, అతను కుజ్మాన్ చేత చంపబడ్డాడు. అప్పుడు వారి సోదరుడు జులాస్ బిన్ తల్హా జెండాను తీసుకున్నాడు మరియు అతను హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి చేత చంపబడ్డాడు. ఈ విధంగా, నలుగురు సోదరులు, ముసాఫిహ్, హర్త్, కిలాబ్ మరియు జులాస్ వారి తండ్రి తల్హాతో పాటు చంపబడ్డారు. ఇంకా, ఉహుద్ యుద్ధంలో వారి ఇద్దరు పిన్నానలు ఉస్మాన్ మరియు అబూ సయీద్ కూడా మరణించారు.

దీని తరువాత, ఖురైష్‌ల యొక్క జెండాను ఉతార్ బిన్ షురాబిల్ కైవసం చేసుకున్నాడు, కానీ అతను హజ్రత్ అలీ రజి చేత చంపబడ్డాడు, అయితే ఒక కథనం ప్రకారం, అతను హజ్రత్ హమ్జాహ్ రజి చేత చంపబడ్డాడు. తదనంతరం, షురైహ్ బిన్ ఖరీజ్ జెండాను చేపట్టాడు మరియు అతను కూడా చంపబడ్డాడు. అయితే అతన్ని ఎవరు హత్య చేశారన్నది తెలియరాలేదు. దీని తరువాత, జెండాను అబూ జైద్ బిన్ అమర్ కైవసం చేసుకున్నాడు, కాని అతను ఖుజ్మాన్ చేత చంపబడ్డాడు. దీని తరువాత, షురాహ్బిల్ బిన్ హాషీమ్ కుమారుడు జెండాను కైవసం చేసుకున్నాడు కాని ఖుజ్మాన్ చేత చంపబడ్డాడు. అతని తర్వాత, బానిస, సువాబ్ జెండాను కైవసం చేసుకున్నాడు. అతను ఆఫ్రికన్ మూలానికి చెందినవాడు మరియు అతని చేయి కోసే వరకు పోరాడాడు. అతను త్వరగా కూర్చుని, అతని ఛాతీ మరియు మెడను ఉపయోగించి జెండాను పట్టుకున్నాడు, అతను కూడా కుజ్మాన్ చేత చంపబడ్డాడు. ఒక కథనంలో, అతను హజ్రత్ సాద్ బిన్ అబీ వకాస్ రజి చేత చంపబడ్డాడని చెప్పబడింది, అయితే అతను హజ్రత్ అలీ రజి చేత చంపబడ్డాడని మరొక కథనం పేర్కొంది. జెండా మోసే వారందరూ చంపబడినప్పుడు, విగ్రహారాధకులు వారి మడమలపై తిరగబడి పారిపోవటం ప్రారంభించారు, వారి స్త్రీలు వారిని శపించడం ప్రారంభించారు.

మహా ప్రవక్త (స)యొక్క కల ప్రకారం ధ్వజధారులందరూ చంపబడ్డారు, అందులో ధ్వజారోహకుడు చంపబడతాడని చూశారు. దీంతో వారంతా హతమయ్యారు. వారిని చంపేందుకు ముస్లిం సైన్యం వారిని వెంబడించింది. చివరికి, వారు ఇతర సైన్యానికి దూరంగా ఉన్నారు.

ఖురైష్ సైన్యంతో పాటు వచ్చిన మహిళలు కూడా పారిపోయారు. దీని తరువాత, ఖురైషుల ఓటమి గురించి ఎటువంటి సందేహం లేదు. ముస్లింలు విగ్రహారాధకుడి సైన్యంలోకి ప్రవేశించి యుద్ధ సంపద అయినా వస్తువులను సేకరించడం ప్రారంభించారు. **(సిరతుల్-హలబియా, వాల్యూం. 2, దారుల్-కుతుబుల్-ఇల్మియా, బెహ్రూత్ పేజీలు. 303-305) (సుబుల్-హుదా (అనువాదం), వాల్యూం. 4, పేజీలు. 184-186)**

దీని గురించి హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్రా ఇలా వ్రాశారు:"ఖురైషుల సైన్యం నుండి మొదటగా ముందుకు సాగింది అబూ అమీర్ మరియు అతని అనుచరులు. అతను ఆస్ తెగకు చెందినవాడు, మదీనాలో నివసించేవాడు మరియు 'రహీబ్' అనే పేరుతో పిలువబడ్డాడు.మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం మదీనాకు వచ్చిన కొద్దికాలానికే, ఈ వ్యక్తి దుర్మార్గం మరియు అసూయతో నిండిపోయాడు, కొంతమందితో మక్కాకు బయలుదేరాడు. మద్దతుదారులు, మరియు మహా ప్రవక్త (స) మరియు ముస్లింలకు వ్యతిరేకంగా మక్కా ఖురైష్‌లను నిరంతరం ప్రేరేపించారు. ఇప్పుడు, ఉహుద్ యుద్ధంలో, అతను ఖురైష్‌లకు మద్దతుదారుగా ముస్లింలకు వ్యతిరేకంగా యుద్ధం చేశాడు. అబూ అమీర్ కుమారుడు హంజాలా చాలా విశ్వాసపాత్రుడైన ముస్లిం అని, ఈ యుద్ధం సందర్భంగా ముస్లిం సైన్యంలో భాగమై వీరమరణం పొందడం ఆశ్చర్యంగా ఉంది. అబూ అమీర్ ఔస్ తెగ ప్రభావవంతమైన వ్యక్తులలో ఉన్నందున, ఇంత సుదీర్ఘ కాలం విడిపోయిన తరువాత మదీనా ప్రజల ముందుకు వచ్చిన తరువాత, అన్సార్‌లు వెంటనే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను విడిచిపెట్టి అతనితో చేరతారని అతను విశ్వసించాడు. ఈ ఆశతోనే అబూ అమీర్ అందరికంటే ముందుగా తన అనుచరులతో కలిసి ముందుకు సాగి, 'ఓ ఔస్ తెగ ప్రజలారా! ఇది నేను, అబూ అమీర్ అని ప్రకటించుకున్నాడు. "అన్సార్‌లు ఒకే స్వరంతో, 'చెడ్డవాడా, పోవు! నీ కన్నుల ఆనందాన్ని నువ్వు ఎప్పటికీ పొందలేవు అని అన్నారు.' దీంతో, వారు అతనిపై

రాళ్లతో వర్షం కురిపించారు మరియు అబూ అమీర్‌తో పాటు అతని అనుచరులు, స్పృహ కోల్పోయి, వారు ఎక్కడ నుండి వచ్చారో అక్కడికి పారిపోయారు. ఈ దృశ్యాన్ని చూసిన తల్హా ఖురైష్‌ల జెండా మోసేవాడు చాలా బలంగా ముందుకు సాగాడు మరియు చాలా అహంకార స్వరంతో ద్వంద్వ పోరాటానికి పిలుపునిచ్చాడు. హజ్రత్ 'అలీ రజి అతనిని ఎదుర్కొనేందుకు ముందుకు వచ్చి రెండు లేదా నాలుగు దెబ్బలుగా నరికాడు. దీని తరువాత, 'తల్హా సోదరుడు ఉస్మాన్ ముందుకు వచ్చాడు మరియు ప్రత్యర్థి తరుపు నుండి, హంజాహ్ రజి అతనిని సవాలు చేయడానికి మరియు అతనిని నేలపై పడవేయడానికి ముందుకు వచ్చాడు. ఈ దృశ్యాన్ని చూసిన తర్వాత, అవిశ్వాసులు ఆగ్రహానికి గురయ్యారు మరియు మొత్తం దాడికి పాల్పడ్డారు. దేవుని గొప్పతనాన్ని నినాదాలు చేస్తూ, ముస్లింలు కూడా ముందుకు సాగారు, మరియు రెండు సైన్యాలు ఒకదానికొకటి తీవ్రంగా ఢీకొన్నాయి.

....మొత్తానికి ఖురైష్‌ల జెండాను మోసేవాడు చంపబడిన తర్వాత, రెండు సైన్యాలు ఒకదానితో ఒకటి ఢీకొన్నాయి మరియు క్రూరమైన మారణహోమం జరిగింది, మరియు కొంత సమయం వరకు, ఈ హత్య మరియు రక్తపాతం కొనసాగింది. చివరగా, నెమ్మదిగా కానీ ఖచ్చితంగా, ఖురైష్ సైన్యం ముస్లిం సైన్యం ముందు తమ పాదాలను కోల్పోవడం ప్రారంభించింది. "ప్రఖ్యాత బ్రిటిష్ చరిత్రకారుడు సర్ విలియం ముయిర్ ఇలా వ్రాశాడు: "'ముస్లింల తీవ్ర ఆవేశంతో ఒత్తిడికి గురైన మక్కా సైన్యంలో అలజడి మొదలైంది. వారు మొహమ్మద్ (స) ఎడమ పార్శ్వాన్ని వైపు నుండి దాడి చేయడానికి పదేపదే ప్రయత్నించారు. కానీ వారు ప్రతిసారీ అక్కడ ముహమ్మద్ (స) నియమించేసిన 50 మంది వ్యక్తులతో కూడిన చిన్న బృంధపు విలువిద్యతో బలవంతంగా వెనక్కి వచ్చారు.

ముసల్మానులు బదర్ యుద్ధంలో ప్రదర్శించిన వీరత్వంను, ధైర్యంను, తెగింపును ప్రదర్శించారు. మరణానికి మరియు ఆపదలకు ఏ మాత్రం భయపడలేదు. ( దీనిని ఒక ఆంగ్ల చరిత్రకారుడు వ్రాస్తున్నారు) మక్కా వారి సైన్యపు వరుసలు చెల్లాచెదురైనాయి. తన తలకు ఎర్రటి రుమాలును చుట్టుకున్న అబూ దుజానా రజి శత్రువుల శ్రేణులను తుడిచిపెట్టినట్లు, మరియు మొహమ్మద్ (స) ఇచ్చిన కత్తితో భీకరముగా పోరాడారు. ఫలితముగా ఎటు చూసిన మరణాలే కనిపించసాగాయి. హంజా, ఊపుతున్న నిప్పుకోడి ఈక నుండి స్పష్టంగా కనిపిస్తున్నాడు. 'అలీ, తన పొడవాటి తెల్లటి మరియు జుబేర్ తన ప్రకాశవంతమైన పసుపు తలపాగాతో, ఇలియడ్ యొక్క హీరోల వలె ముందుకు వెళ్ళేవారు, వారు దూసుకెళ్ళిన ప్రతిచోట మారణహోమాన్ని సృష్టించేవారు. సర్ విలియం ముయిర్ సూచించిన ఇలియడ్, గ్రీకు యోధుల వీరోచిత కథలను కలిగి ఉంటుంది. అయినప్పటికీ, సర్ విలియం ముయిర్ ఇలా అంటున్నాడు: "'ముస్లిం విజయాల గొప్ప నాయకులను పెంచిన దృశ్యాలు అలాంటివే.'

"మొత్తానికి యుద్ధం జరిగింది, మరియు అది నిజంగా భయంకరమైనది, మరియు కొంత సమయం వరకు, విజయం అస్పష్టంగానే ఉంది. అయితే, చివరికి, దేవుని దయతో, ఖురైష్‌లు నిలకడను కోల్పోవడం ప్రారంభించారు మరియు సైన్యం అంతటా గందరగోళం మరియు ఆందోళన సంకేతాలు ప్రబలంగా ఉన్నాయి. ఖురైష్‌ల జెండా మోసేవారు ఒకరి తర్వాత ఒకరు చంపబడ్డారు, మరియు వారిలో తొమ్మిది మంది జాతీయ జెండాను వంతులవారీగా పట్టుకున్నారు, అయితే వారందరు ముస్లింల చేతిలో ఒకరి తరువాత నొకరు నరికివేయబడ్డారు (వివరాలలో పేర్కొన్నట్లు పైన). చివరగా, తల్హా యొక్క అబిస్సినియన్ బానిస, అతని పేరు సవాబ్, ధైర్యంగా ముందుకు సాగి, జెండాను పట్టుకున్నాడు, కానీ అతనిని కూడా ఒక ముస్లిం ఎదుర్కొన్నాడు, అతను ఒక అడుగు ముందుకు వేసి, అతని రెండు చేతులను ఒకే దెబ్బతో విడదీసి, జెండాను కలిపాడు. దుమ్ము దులిపే ఖురైష్. అయితే, సవాబ్ ఒక ధైర్యవంతుడు మరియు ఉద్వేగభరితమైన వ్యక్తి - అతను దానితో పాటు నేలపైకి దిగాడు మరియు అతని ఛాతీ మద్దతుతో జెండాను ఎగురవేసేందుకు ప్రయత్నించాడు, కానీ ఆ ముస్లిం జెండా యొక్క విలువ మరియు ప్రాధాన్యతను గురించి బాగా తెలిసినందున, అతనిని కత్తిని కొట్టాడు. పై నుండి మరియు అక్కడ మరియు ఆపై సావాబ్ పూర్తిగా జెండాను వదిలివేశాడు. దీని తరువాత, ఖురైష్‌ల నుండి ఒక్క వ్యక్తి కూడా జెండాను పట్టుకోవడానికి ధైర్యం మరియు శక్తిని కూడగట్టుకోలేకపోయాడు. ప్రత్యర్థి వైపు, మహా ప్రవక్త (స) ఆదేశాల మేరకు, దేవుని గొప్పతనాన్ని నినాదాలు చేస్తూ, ముస్లింలు మరో భీకర దాడికి పాల్పడ్డారు. మిగిలి ఉన్న బేసి శత్రు శ్రేణులను చీల్చుకుంటూ మరియు చెల్లాచెదురుగా, వారు ఖురైష్ స్త్రీలు ఉన్న సైన్యానికి ఎదురుగా చేరుకున్నారు. మక్కాసైన్యంలో సంపూర్ణ గందరగోళం చెలరేగింది మరియు కొద్దిసేపటికే, మైదానం ఎక్కువ లేదా తక్కువ ఖాళీ చేయబడింది. ముస్లింలకు విరామం, విశ్రాంతి లభించడంతో వారు యుద్ధ సంపదకు చెందిన వస్తువులను సేకరించడంలో నిమగ్నమయ్యారు. **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం. ఏ పేజి 488-491)**

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా చెప్పారు: "యుద్ధం ప్రారంభమైంది మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సహాయం మరియు సహకారంతో కేవలం 650 మందితో కూడిన ముస్లిం సైన్యం, అనుభవజ్ఞులైన 3,000 మంది బలవంతులైన మక్కా సైన్యాన్ని చాలా తక్కువ సమయంలో పారిపోయేలా చేసింది. ముస్లిం సైన్యం వారిని వెంబడిస్తూ వెళ్ళింది మరియు సైన్యం వెనుక భాగాన్ని రక్షించడానికి పర్వతంపై నిలబడి ఉన్నవారు శత్రువు ఓడిపోయినందున, వారు కూడా జిహాద్‌లో పాల్గొనడానికి అనుమతించాలని తమ నాయకుడిని కోరారు. కాని నాయకుడు అలా చేయకూడదని వారిని హెచ్చరించాడు మరియు మహా ప్రవక్త (స) చెప్పిన విషయాన్ని గుర్తు చేశాడు. అందుకు వారు మహా ప్రవక్త (స) ఈ స్థానం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడానికి అలా చెప్పారు కాని, శత్రువులు పారిపోయినా, మనం అక్కడే ఉండాలని హుజూర్ (స) ఉద్దేశించలేదు అని సమాధానమిచ్చారు. ఇలా చెప్పి పర్వతం దిగి యుద్ధరంగంలోకి ప్రవేశించారు." **(దిబాచా తఫ్సీరుల్ ఖురాన్, అన్వర్-ఉల్-ఉలూమ్, వాల్యూం. 20, పేజి. 249)**

వారి అవిధేయత పర్యవసానంగా జరిగిన సంఘటనలు భవిష్యత్తులో ప్రస్తావించబడతాయి.

అబూ దుజనాహ్ ఖడ్గానికి సంబంధించి విలియం ముయిర్ కూడా పేర్కొన్నాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖడ్గాన్ని తీసుకొని దానికి న్యాయం చేసిన సహచరుడు ఎవరు? అనే విషయాన్ని కూడ ప్రస్తావించాడు.

హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ రోజున ఒక ఖడ్గాన్ని చేతపట్టుకున్నారు. ఆపై ఇలా ప్రకటించారు. మన్ యాఖుజు మిన్ హాజా? దీనిని నా నుండి ఎవరు తీసుకుంటారు? అప్పుడు అందరు తమ చేతులను ముందుకు చాపారు. వారిలో ప్రతి ఒక్కరు నేను నేను అని సమాధానం ఇచ్చారు. హుజూర్ (స) మరల ఇలా అడిగారు: ఫమన్ యఅఖుజు బి హఖ్ఖిహీ అనగా "ఎవరు తీసుకుని న్యాయం చేస్తారు?" హజ్రత్ అనస్ రజి మరల ఇలా పేర్కొన్నారు. అప్పుడు సహచరులు ఆగిపోయారు. అయినప్పటికీ, హజ్రత్ సిమాక్ బిన్ ఖరాషా అబూ దుజనాహ్ రజి మాట్లాడుతూ నేను దానిని తీసుకొని దానికి న్యాయం చేస్తానని చెప్పాడు. మరల హజ్రత్ అనస్ రజి ఇలా తెలిపారు. ఆ తరువాత, అతను కత్తిని పట్టుకుని విగ్రహారాధకుల తలలను చీల్చాడు, తద్వారా దానికి న్యాయం చేశాడు. **(సహీ ముస్లిం, కితాబ్ ఫజాయిలీ ఎస్-సహాబా, బాబ్ మిన్ ఫజాయిలీ అబీ దుజానా, హదీస్ 6353)** ఇది సహీ ముస్లిం నుండి వచ్చిన కథనం.

ఇబ్నే ఉత్బా ఇలా పేర్కొన్నాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖడ్గాన్ని చూపించినప్పుడు, హజ్రత్ ఉమర్ రజి దానిని తీసుకోవడానికి సుముఖత వ్యక్తం చేశారు. కాని హుజూర్ (స) దానిని ఇవ్వకుండా తన చేతిని నిరోధించారు. ముందుగా హజ్రత్ ఉమర్ రజి దానిని అడిగారు, ఆ తరువాత హజ్రత్ జుబైర్ రజి దానిని అడిగారు, అయితే ప్రవక్త (స) వారికి ఇవ్వలేదు. అందువలన వారిద్దరూ తమ హృదయాలలో ఈ అవకాశాన్ని కోల్పోవడంను బాధగా భావించారు. మరొక కథనం ప్రకారం, జుబైర్ రజి ఈ ఖడ్గాన్ని మూడుసార్లు అభ్యర్థించాడు, అయినప్పటికీ హుజూర్ (స) ప్రతి సారి దానిని అతనికి ఇవ్వకుండా తిరస్కరించారు. హజ్రత్ అలీ రజి కూడా లేచి నిలబడి కత్తిని అభ్యర్థించారు, కాని హుజూర్ (స) అతనిని కూర్చోమని చెప్పారు మరియు అతనికి ఇవ్వలేదు. **(సుబుల్ అల్-హుదా వా అల్-రషద్, వాల్యూం. 4, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్రూత్ పేజి. 192)**

మరొక కథనంలో, ఖడ్గాన్ని ప్రసాదించాలనే కోరికను వ్యక్తం చేసిన సహచరులలో హజ్రత్ అబూ బకర్ రజి కూడా ఉన్నారని పేర్కొనబడింది. **(షరహ జర్కానీ, వాల్యూం. 2, దారుల్-కుతుబుల్-ఇల్మియా, బెహ్రూత్ పేజి. 404)**

మరొక కథనం ప్రకారం హజ్రత్ అబూ దుజనా రజి, దానికి ఎలా న్యాయం చేయాలి? అని అడిగారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు, "దీనితో ఏ ముస్లింను చంపవద్దు మరియు ఈ ఖడ్గం మీ వద్ద ఉండగా మీరు అవిశ్వాసుల నుండి పారిపోకూడదు." మరో మాటలో చెప్పాలంటే, వారిపై ధైర్యంగా పోరాడాలి.

అందుకు హజ్రత్ అబూ దజాన రజి "నేను ఈ కత్తిని తీసుకుంటాను మరియు దానికి న్యాయం చేస్తాను" అని విన్నవించుకున్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఖడ్గాన్ని హజ్రత్ అబూ దుజాన రజికు ఇచ్చినప్పుడు, వారు రజి దానితో విగ్రహారాధకుల తలను చీల్చారు. మరియు వారు ఆ సమయంలో ఈ క్రింది ద్విపదలను పఠించారు.

ఇన్నల్లజి ఆహదని ఖలీలి
వ నహ్ను బిస్సఫ్హి బిసఫా లదన్నఖీలి
అన్ లా అఖూమ ద్దహర ఫిల్ కయూలి
అజ్‌రిబ్ బి సైయిఫిల్లాహి వ రసూలి

"మేము సఫా ఖర్జూరపు చెట్ల దగ్గర నిలబడి ఉన్నప్పుడు నా స్నేహితుడు నా నుండి వాగ్దానం తీసుకున్నాడు. ఆ వాగ్దానం ఏమిటనగా, నేను సైన్యం వెనుక వరుసలలో నిలబడ కూడదని, మరియు నేను అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స) యొక్క ఖడ్గంతో శత్రువులతో పోరాడతాను.

మొత్తానికి హజ్రత్ అబూ దుజనా రజి ఈ ఖడ్గాన్ని తీసుకున్నప్పుడు, వారు ఎంతో గర్వంగా సైన్యం వరుసల మధ్య నడవడం ప్రారంభించారు. ఆ నడకను చూస్తూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లలం ఇలా అన్నారు: **ఇన్న హాజిహీ మిష్‌యతున్ యుబ్ఘిజుహా అల్లాహు అజ్జవ జల్లా ఇల్లా ఫీ హాజల్ ముఖామి** అనగా "అతను నడిచే విధానం ఇలాంటి సందర్భాలలో తప్ప అల్లాహ్ అసంతృప్తికి గురిచేస్తుంది" **(అల్-ఇసాబా, వాల్యూం. 7, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్రూత్, పేజి. 100 ) (ఉస్‌దుల్-గబా, సంపుటం . 2, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా,బెహ్రూత్ పేజి. 317)**

వారు రజి అలా నడిచారు.

హజ్రత్ అబూ దుజనా రజిను గూర్చి ప్రస్తావిస్తూ, హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో (స) ఇలా పేర్కొన్నారు: "వ్యక్తి గత పోటీలో అవిశ్వాస ఖురైష్‌లకు ఓటమి ఎదురైనప్పుడు ఆ దృశ్యాన్ని చూసిన అవిశ్వాసులు కోపోద్రిక్తులై మూకుమ్మడిగా దాడిని ప్రారంభించారు. దేవుని గొప్పతనాన్ని నినాదాలు చేస్తూ, ముస్లింలు కూడా ముందుకు సాగారు, మరియు రెండు సైన్యాలు ఒకదానికొకటి తీవ్రంగా ఢీకొన్నాయి. బహుశా ఈ సందర్భంలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తన ఖడ్గాన్ని చేతిలోకి తీసుకుని, 'ఈ ఖడ్గాన్ని ఎవరు తీసుకుని దానికి న్యాయం చేస్తారు?'

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 9 Thursday, 11 - 18, APR - 2024 Issue No 15- 16

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

అని అడిగారు, ఈ గౌరవం కోసం చాలా మంది సహచరులు తమ చేతులు చాచారు, ఇందులో హజ్రత్ ఉమర్ రజి మరియు జుబైర్ రజిలు ఉన్నారు. మరియు వివిధ కథనాల ప్రకారం, హజ్రత్ అబూ బకర్ రజి మరియు హజ్రత్ అలీ రజి కూడా ఉన్నారు. కాని, హుజూర్ (స) తన చేతిని అడ్డం పెట్టుకుని,'ఈ కత్తికి న్యాయం చేసేవారు ఎవరైనా ఉన్నారా?' అని మరల అడిగారు. చివరగా, అబూ దుజానా అన్సారీ రజిా తన చేయి చాచి, 'ఓ అల్లాహ్ సందేశహరుడా! నాకు ఈ గౌరవంను ఇవ్వండి అని అడిగారు.' అందుకు హుజూర్ (స) వారికి ఖడ్గాన్ని ప్రసాదించారు. చేతిలో ఉన్న ఆ ఖడ్గంతో, అబూ దుజనా రజి అవిశ్వాసుల వైపు గర్వంగా సాగిపోతూ ముందుకు సాగాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సహచరులను ఉద్దేశించి ఇలా అన్నారు, 'అల్లాహ్ ఈ నడకను చాలా అసహ్యించుకుంటాడు, కానీ ఇలాంటి సందర్భంలో కాదు.' జుబైర్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఖడ్గాన్ని స్వీకరించడానికి చాలా ఇష్టపడ్డారు. పైగా దగ్గరి బంధువు కావడంతో తాను అర్హుడనని భావించసాగారు. అయితే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ కారణం చేత తనకు ఆ ఖడ్గాన్ని ఇవ్వలేదు? అబూ దజాన రజికు ఎందుకు ఇచ్చారు? అని మనస్సులో తీవ్రముగా ఆలోచించసాగారు. తన ఆ ఆందోళనను దూరం చేసుకోవడానికి వారు తమ మనస్సులో నేను యుద్ధ మైదానంలో అబూ దజాన సమీపంలోనే ఉండి పోరాడుతాను, వారు ఆ ఖడ్గాన్ని ఎలా ఉపయోగిస్తారో చూస్తాను అని ప్రతిజ్ఞ చేసుకున్నారు. మొత్తానికి మరల వారు ఇలా పేర్కొన్నారు. "'అబు దుజనా రజి తన తలపై ఎర్రటి గుడ్డను కట్టుకొని ఆ ఖడ్గాన్ని చేతిలోకి తీసుకుని, దేవుని స్తుతి పాటలను నెమ్మదిగా పాడుకుంటూ అవిశ్వాసుల సైన్యంలోకి చొచ్చుకుపోయారు. అక్కడ నేను చూశాను. వారు ఎటువైపు వెళ్ళిన అక్కడ శవాలే పడిపోయేవి. వారి ముందుకు వచ్చిన ఏ ఒక్కరు కూడ తిరిగి ప్రాణాలతో బయట పడడాన్ని నేను ఏ మాత్రం చూడలేదు. ఎంతగా పోరాడినారనగా, వారు ఖురైషుల సైన్యంలో నుండి మార్గంను ఏర్పాటు చేస్తూ ఒక వైపు నుండి మరోక వైపు చేరుకున్నారు. అక్కడ ఖురైష్ మహిళలు నిలబడి ఉన్నారు. అబూ సుఫ్యాన్ భార్య హింద్, ఎంతో ఉత్సాహంతో, హంగామాతో తన మనుషులను ప్రోత్సహిస్తున్నది. అబూ దుజనా రజి తన ఖడ్గాన్ని ఆమెపైకి ఎత్తారు, కాని హింద్ గట్టిగా అరుస్తూ, సహాయం కోసం పురుషులను వేడుకున్నది. అయినా కూడ ఎవరూ ఆమెకు సహాయం చేయడానికి రాలేదు. అయితే, అబూ దుజనా రజి తన ఇష్టానుసారం తన ఖడ్గాన్ని దించి ఆ స్థలం నుండి దూరంగా వెళ్ళిపోవడంను నేను చూశాను. జుబైర్ రజి మరల ఇలా తెలిపారు. 'ఈ సందర్భంగా, మొదట, మీరు మీ ఖడ్గాన్ని పైకి లేపారు, కానీ ఆ తరువాత మీరు దానిని క్రిందికి దించారు. అసలు ఏం జరిగింది? అని నేను అబూ దుజానా రజిను అడిగాను. అందుకు వారు ఇలా సమాధానం ఇచ్చారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖడ్గాన్ని ఒక స్త్రీకి వ్యతిరేకంగా ఉపయోగించాలనే వాస్తవాన్ని నా హృదయం అంగీకరించలేదు. పైగా ఆ స్త్రీ వద్ద ఆ సమయంలో ఏ పురుష రక్షకుడు కూడ లేదు."ఇది ఇస్లామిక్ యుద్ధ సూత్రం.

"జుబైర్ రజి ఇలా తెలిపారు. 'అబు దుజనా రజి నిజానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఖడ్గానికి ఎలా న్యాయం చేశారో నాకు అప్పుడు అర్థమైంది. **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 489-490)**

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఈ సంఘటనను కూడా ప్రస్తావించారు, ఆ మహిళపై ఖడ్గాన్ని ఎత్తి ఆమెను ఎందుకు చంపలేదు? అని ఒక అనుచరుడు ప్రశ్న అడిగినప్పుడు, హజ్రత్ అబూ దుజనా రజి ఇలా సమాధానమిచ్చారు, " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు ఇచ్చినటు వంటి ఖడ్గాన్ని ఒక నిస్సహాయ మహిళపై ఉపయోగించేందుకు నా మనస్సు నన్ను ఏ మాత్రం అనుమతించలేదు." హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇంకా ఇలా వ్రాశారు, "హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం స్త్రీలను గౌరవించమని ఎల్లప్పుడు ఉద్బోధిస్తారు. ఈ కారణంగానే అవిశ్వాసుల స్త్రీలు ముస్లింలపై దాడి చేసేందుకు తమ పన్నాగాలను ఎంతో ధైర్యంగా రచించేవారు. అయినప్పటికీ ముస్లింలు ఓపికగా వీటన్నింటిని సహిస్తూనే ఉన్నారు.

**(తఫ్సీర్-ఎ-కబీర్, వాల్యూం. 2, పేజీలు. 421-422)**

ఇవి ఇస్లామీయ యుద్ధ నియమాలలు. ఇన్షా అల్లాహ్ మిగిలిన వివరాలు తదుపరి జుమాలో ప్రస్తావించబడును.

పాలస్తీనియన్ల కోసం దుఆలు చేస్తూనే ఉండండి. అన్యాయాలు రోజురోజుకు వాటి హద్దులను దాటిపోతున్నాయి. నిజానికి, అవి పెరుగుతూనే ఉన్నాయి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అణచివేతదారులను తుదముట్టించే మార్గాలను పేర్పాటు చేయుగాకా!. అణచివేతకు గురైన పాలస్తీనియన్ల కోసం సౌలభ్యాన్ని సృష్టించు గాకా!. ముస్లిం దేశాలకు జ్ఞానం మరియు అవగాహనను కల్పించుగాకా!. తద్వారా వారి గొంతులు ఐక్యంగా మారునుగాకా!. ఆ గొంతుక తమ ముస్లిం సోదరుల హక్కులను నిలబెట్టడానికి దోహద పడుగాకా!. ఆమీన్.

(6వ పేజి తరువాత)

"సర్వశక్తిమంతుడైన అల్లా మిమ్మల్ని ఆశీర్వదిస్తాడు. నేను మీకు కృతజ్ఞుడను. తీర్పు రోజున నేను సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను కలిసే వరకు మీ పట్ల నా నిబద్ధతను ధృవీకరిస్తున్నందున మీరు నా బైఅత్‌ను స్వీకరించండి. (మరో మాటలో చెప్పాలంటే, అతను బైఅత్‌ను తిరిగి ధృవీకరించారు). నేను నాబైఅత్‌ను పునరుద్ధరించుకుంటాను మరియు నేను మనస్ఫూర్తిగా నిజమైన అహ్మదీయుడిని అని ధృవీకరిస్తున్నాను.

మరల ఇలా తెలిపారు. "నాకు అహ్మదీయ విశ్వాసం తప్ప వేరే నమ్మకం లేదు." కొంతమంది ప్రత్యర్థులు అతను అహ్మదీ కాదని మరియు కేవలం అహ్మదీయత్ సందేశాన్ని వ్యాప్తి చేస్తున్నాడని పేర్కొన్నారు, అయినప్పటికీ, అతని రికార్డ్ చేసిన పదాలు వారి ముందు ఒక సాక్ష్యంగా ఉన్నాయి. బహుశా, దీని తరువాత, ప్రత్యర్థులు నిశ్శబ్దంగా ఉండవచ్చు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతని స్థాయిని పెంచి, అతని భార్యకు స్వస్థత కల్పించాలని కోరుకుంటున్నాను. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పాలస్తీనియన్ల కోసం అతని ప్రార్థనలను అంగీకరించి, అక్కడ శాంతిని స్థాపించి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేయు భాగ్యమును అక్కడి ప్రజలకు వీలు కల్పించుగాకా!.

రెండవ అంత్యక్రియల ప్రార్థన కెన్యాకు చెందిన ఉత్మాన్ అహ్మద్ గకోరియా సాహిబ్ గారిది. వారు కూడా ఇటీవల మరణించారు.ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్.

వారి జమాఅత్ సేవలు అనేక దశాబ్దాల వరకు విస్తరించి ఉన్నాయి. అతను 1932లో జన్మించాడు. 1960లలో, అరబ్ అహ్మదీ దివంగత సలీం అఫీఫ్ సాహిబ్ ద్వారా అతనికి జమాఅత్‌ను గూర్చి పరిచయమైనది. తరువాత, అతను 1964లో జమాత్ మిషనరీ అయిన గౌరవనీయమైన మౌలానా రోషన్ దిన్ సాహిబ్ ద్వారా బైఅత్ చేశారు. మరియు అహ్మదీయత్ జమాఅత్‌లోకి ప్రవేశించాడు. ఈ బైఅత్‌ను ఆయన చివరి వరకు అద్భుతంగా కొనసాగించారు. అతను విద్యా మంత్రిత్వ శాఖతో అనుబంధంగా ఉన్నాడు.

కెన్యా స్వాతంత్ర్యం తరువాత, అతను క్వాలే పాలిటెక్నిక్ స్కూల్ యొక్క మొదటి స్థానిక ప్రిన్సిపాల్‌గా నియమించబడ్డాడు. అదేవిధంగా, అతను మరొక పాలిటెక్నిక్ కాలేజీకి మొదటి స్థానిక ప్రిన్సిపాల్‌గా గౌరవం పొందాడు, ఈ విషయాన్ని వారు పదే పదే ప్రస్తావించేవారు. విద్యాశాఖలో ఉన్నత పదవి ఉండి పదవీ విరమణ చేశారు. అనేక జమాత్ పుస్తకాలను స్వాహిలిలోకి అనువదించిన ఘనత కూడా ఆయనకు ఉంది. జమాఅత్ యొక్క నైరోబీ చాప్టర్‌కి మొదటి స్థానిక అధ్యక్షుడిగా కూడా అతను గౌరవం పొందాడు. అతను కెన్యాలోని జమాత్‌లోని తొలి వసియ్యత్ సభ్యులలో కూడా ఒకరు. అతను అనేక అద్భుతమైన లక్షణాలను కలిగి ఉన్నాడు. మరణించే వరకు, అతను తహజ్జుద్ ప్రార్థనలు క్రమం తప్పకుండా సల్పేవారు. సద్కా మరియు ఆర్థిక విరాళాలు చెల్లించడంలో అతను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు. అతను కేంద్ర మిషనరీల పట్ల తన హృదయంలో అపారమైన గౌరవాన్ని కలిగి ఉన్నాడు. ఎవరైనా అహ్మదీ సెంట్రల్ మిషనరీ గురించి ఏదైనా ప్రతికూలంగా మాట్లాడినా లేదా ఫిర్యాదు చేయడానికి ఏదైనా మాట్లాడినా, అతను వెంటనే వాటిని ఆపివేస్తాడు. వాస్తవానికి, అతను దీనిపై తన అసంతృప్తిని మరియు పూర్తిగా నిరాశను వ్యక్తం చేసేవారు. అతను ఎప్పుడూ సలహా ఇస్తూండేవారు. మిషనరీలు మనకు విశ్వాసపు వెలుగును తెచ్చినవారు. వారి ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను స్వీకరించే అవకాశం మీకు ఇవ్వబడింది, లేకపోతే, మీరు అజ్ఞాన స్థితిలో ఉండేవారు. కాబట్టి, ఇది మీపై మరియు మీ భవిష్యత్ సంతానంపై వారి అనుగ్రహం. ఈ కారణంగా, ఇలాంటి ప్రతికూల విషయాలు చెప్పకండి. అతని నీతులు అలాంటివి.

మన మిషనరీలు మరియు కొత్తవారు కూడా తమ ప్రమాణాలను పెంచుకోవాలి, తద్వారా వారు స్థానిక ప్రజలకు ఆదర్శంగా మారతారు.

అదే విధముగా మరణించిన వ్యక్తి కూడా చాలా ఆతిథ్య మర్యాదలు చేసేవారు. అతని కుటుంబంలోని మెజారిటీ సభ్యులు జమాత్‌తో దృఢమైన అనుబంధంను కలిగి ఉంది మరియు ఏదో ఒక హోదాలో జమాత్‌కు సేవ చేస్తున్నారు. అతని కుమారులలో ఒకరైన అబ్దుల్ అజీజ్ గకోరియా సాహిబ్ కెన్యాలోని మజ్లిస్ అన్సరుల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు.

సర్వశక్తిమంతుడైన అలాహ్లా మృతుని పట్ల దయ మరియు క్షమాపణ చూపి అతని స్థితిని ఉన్నతీకరించుగాకా!. దేవుడు వారి పిల్లలను వారి మాదిరిని అనుసరించేలా చేయుగాకా!.

ఆమీన్.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz